01ATP09FF_01ATP09FF.qxd 09-07-2023 PM 11:08 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 10 జూలై 2023 పేజీలు : 04


# వైసీపీ ప్రభుత్వం ఆర్భాటమే తప్ప అభివృద్ధి లేదు..

**- కరిడి కొండ గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించిన పెరుమాళ్ల జీవానందరెడ్డి**



కరిడి కొండ గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి



**అనంతపురం, జులై 9 ప్రభాతవార్త బ్యూరో**

వైసీపీ ప్రభుత్వం ఆర్భాటమే తప్ప అభివృద్ధి చేయలేదు అని ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం గుత్తి మండలం కరిటికొండ గ్రామంలో గుంతకల్ నియోజకవర్గానికి చెందిన పిజేఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఇంటింటికీ తిరిగి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కావాలంటే మనమందరం కలిసి నారాచంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు. యువజన శ్రామిక రైతుల పార్టీ అని చెప్పుకున్న జగన్‌రెడ్డి రైతన్నలు సండించిన పంటలకు తగిన గిట్టుబాటు ధరలు ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఉన్నత చదువులు చదువుకున్న వారికి వాలంటీరు ఉద్యోగాలు ఇచ్చి సరుకులు పంపిణీ చేస్తున్నారన్నారు. ఒకటవ తారీఖు వస్తే జీవితాలు ఇవ్వలేని పరిస్థితి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వందే అన్నారు. అనంతపురం జిల్లాలోని చెరువుల అన్నింటికీ నీరు అందించిన ఘనత నారాచంద్రబాబునాయుడు గారికే దక్కిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో గుత్తి చెరువుకు నీరు అందించిన పాపాన పోలేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారన్నారు. మద్యపానం నిషేధం చేస్తామని మద్యం అమ్మకాల మీద ప్రభుత్వం నడుపుతున్నారన్నారు. 5 కోట్ల ఆంధ్రుల ఒదరూ కలిసి నారా చంద్రబాబునాయుడుని గెలిపించుకుంటే అధికారంలోకి వచ్చిన వెంటన్జే మాశక్తి 18 ఏళ్లు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నీది కింద నెలకు 1500 రూపాయలు తల్లివందనం పథకం కింద మీ ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి 15 వేల రూపాయలన్నారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ టికెట్లు లేని ప్రయాణం అన్నారు. అన్నదాత ఈ అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లోని ప్రనతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. యువగళం ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. ప్రతి నిరుద్యోగికి ఇవ్వగలం నిధి కింద నెలకు 3వేలు ఇస్తామన్నారు. బిసిలకు రక్షణ బిసిలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధ్యాలుగా అండగా నిలుస్తామన్నారు. పూర్ టు రిచ్ పేదలను సంపన్నులను చేస్తాడు, ఐదేళ్లలో పేదల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్నారు. ఇంటింటికీ నీరు ఇంటింటికీ మంచి నీరు పథకం కింద ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఉచితంగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ట్రస్టు సభ్యులు పిజెఆర్ అభిమానులు తదతరులు పాల్గొన్నారు.

# దీపికావేణుకు అపూర్వ స్వాగతం

**- అడుగడుగునా నీరాజనం - చిలమత్తూరు ఎంపిపి ఆధ్వర్యంలో భారీ బైకుర్యాలీ**



అభివాదం చేస్తున్న దీపికావేణు

**హిందూపురం, జూలై 9 ప్రభాతవార్త**

హిందూపురం నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్‌గా నియమితులైన దీపికావేణు సతీసమేతంగా ఆదివారం నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి అపూర్వ స్వాగతం లభించింది. రా ష్ట్ర సరిహద్దు తూముకుంట చెక్‌పోస్టు నుండి ఉదయం 11 గంటలకు ర్యాలీ ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగగా ఆ పార్టీ కార్యకర్తలు అడుగడుగునా నీరాజనం పలికారు. వాహనంపై ర్యాలీలో వారితో పాటు మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, పలువురు ముస్లింపెద్దలు, చిలమత్తూరు ఎంపిపి పురుషోత్తంరెడ్డి, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్లు వున్నారు. తూముకుంట చెక్‌పోస్టు వద్ద ర్యాలీ ప్రారంభమవుతున్న సమయంలో చిలమత్తూరు ఎంపిపి పురుషోత్తంరెడ్డి నేతృత్వంలో వందలాది బైకులు ఇక్కడికి చేరుకోవడం కార్యక్రమానికి జోష్ పెంచింది. అదేవిధంగా కౌన్సిలర్లు శివకుమార్, ఆసిఫుల్లా ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో బైకులపై నాయకులు, కార్యకర్తలు వచ్చారు. వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, రెడ్డి జెఎసి సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బైకుర్యాలీ, సిపిసి సాదిక్ నేతృత్వంతో పాటు కౌన్సిలర్ మారుతిరెడ్డి నేతృత్వంలో కూడా భారీగా వాహనాలు ర్యాలీగా వచ్చాయి. లేపాక్షి మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, తదితరులు కూడా వందలాది మంది ర్యాలీగా హాజరయ్యారు. ఒక్కసారిగా వేలాది సంఖ్యలో వైసిపి క్యాడర్, అభిమానులు తరలిరావడం బెంగుళూరు - హిందూపురం ప్రధాన రహదారిపై ట్రాఫిక్ కిక్కిరిసిపోయింది. జగనన్న జిందాబాద్ దీపికావేణు నాయకత్వం వర్ధిల్లాలంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. భారీగా ర్యాలీ ముందుకు సాగుతూ సంతేబిదనూరు, కిరికెర గేటు, మిట్టమీదపల్లి, బసవనపల్లి, సడ్లపల్లి, సూగూరుకు చేరుకుంది, మిట్టమీదపల్లిలో వైఎస్ఆర్ విగ్రహానికి దీపికావేణు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సూగూరులో శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అక్కడి నుండి బెంగుళూరు రోడ్డు, చిన్నమార్కెట్, మెయిన్‌బజార్ మీదుగా ర్యాలీ జరిగింది. వాల్మీకి విగ్రహం, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు గజమాలను క్రేన్ సాయంతో సత్కరించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో...



గజమాలతో సత్కారం

# ఇది రైతు వంచన కాదా...

**- మాజీ మంత్రి కాలవ**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

**రాయదుర్గం, జూలై 9 ప్రభాతవార్త**

రాయదుర్గం నియోజకవర్గంలోని బైరవానతిప్ప ప్రాజెక్టు కు జీడిపల్లి రిజర్వాయర్ నుండి కృష్ణా జలాల మళ్ళింపు హామీపై సి.ఎం.జగన్‌మోహన్‌రెడ్డి పదేపదే మాటతప్పడం ఇది రైతు వంచన కాదా అని తెదేపా రాయదుర్గం నియోజకవర్గం బాద్యులు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం రాయదుర్గం పట్టణంలోని తెదేపా కార్యాయలయంలో ఆయన తన అనుయాయులతో కలసి నిర్వహించిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ సి.ఎం. శనివారం కల్యాణదుర్గం పర్యటన సందర్భంగా బిటిపి పథకం భూసేకరణకు రూ.208 కోట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందని కాలవ విమర్శించారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములపైన పదే పదే కుంబకోణాలుచేసి డబ్బుదండు విదంగానే పచ్చి అపద్దాలతో జీడిపల్లి-బీటీపీ పథకం పనుల విషయంలో ఈ ప్రాంత ప్రజలను మోసమం చేయడం సి.ఎంకు పరిపాటిగా మారిందని కాలవ మండిపడ్డారు. గత రెండేళ్ళ క్రితం 2021 జులై 8న సి.ఎం. జగన్‌మోహన్‌రెడ్డి రాయదుర్గంలో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి తిరిగి అదే పథకంపై రూ.208 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. అప్పట్లో రాయదుర్గం సభలో 60 రోజుల్లో భూసేకరణ పూర్తీ చేస్తామని ఇచ్చిన హామీ విస్మరించి నిధుల విడుదల చేస్తానని జగన్ ప్రకటించడం అందుకు రాయదుర్గంఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కాలుగాలిన పిల్లిలా చప్పట్లు కొట్టడం దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్న చందంగా ఉందని కాలవ ఎద్దేవా చేశారు. గత ఎన్నికల ముందు మూడు నెలల్లో బీటీపీకి రూ.150 కోట్లతో కృష్ణా జలాలు తెస్తానని చెప్పిన కల్లిబొల్లి మాటలు మరిచిపోయావా కాపు అంటు ప్రస్తుత ఎమ్మెల్యేను కాలవ నిలదీశారు. మొద్దు నిద్రలేచిన మంత్రి ఉషశ్రీ చరణ్, కాపు రామచంద్రారెడ్డి నాలుగేళ్ళు కాలం ఏమి చేశారని ప్రజలకు ఇచ్చిన హీమీలపై వీరికి జవాబ్దారీ తనం లేదా ఇది ప్రజలను తప్పుదారి పట్టించడం కాదా అని ఆయన విమర్శించారు. భూసేకరణ ఎప్పుడు ప్రారంభిస్తారో బీటీపీ కాలువ పనులు ఎప్పుడు పూర్తీ చేస్తారో చెప్పె దమ్ము ధైర్యం ఉందా అంటు సి.ఎం. జగన్‌ను ఆయన ప్రశ్నించారు. సి.ఎం. జగన్ చుట్టూ ఉండే చీటర్స్ గ్యాంగు పదే పదే పచ్చి అబద్దాలుచెపి రైతులు, ప్రజలను దారుణంగా మోసగిస్తున్నారని వైకాపా అధినేత, నాయకులు చెప్పె మాటలకు, వాస్తవానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని కాలవ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్ హనుమంతు, జిల్లా అధికార ప్రతినిధి పొరాళ్ళు పురుషోత్తం, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు కాలవ సన్నన్న, ఇనాయత్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ కడ్డిపుడి మహబూబ్‌బాష, ఎస్సీసెల్ మల్లి, సిమెంటు శీన తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పార్టీని పటిష్టం చేస్తాం

**- మీడియాతో పార్టీ ఇన్‌చార్జ్ దీపికావేణు**



మీడియాతో మాట్లాడుతున్న పార్టీ ఇన్‌చార్జ్ దీపికావేణు

**హిందూపురం, జూలై 9 ప్రభాతవార్త**

హిందూపురంలో వున్న గ్రూపులను మీరు ఎలా ఎదుర్కొంటారని మీడియా అడిన ప్రశ్నకు వైసిపి హిందూపురం ఇన్‌చార్జ్ దీపికావేణు మాట్లాడుతూ కుటుంబం అన్నాక విభేదాలు వుండడం సహజమేనని అందరిని కలుపుకుని సమన్వయంతో పార్టీని పటిష్టం చేస్తామని బదులిచ్చారు. ఆదివారం భారీ ర్యాలీ అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆమె మీడియాతో మాట్లాడుతూ వైనాట్ 175 అని జగనన్న చెప్పారని రానున్న ఎన్నికల్లో హిందూపురం స్థానాన్ని కూడా వైసిపి గెలుచుకుని నిరూపిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలు, జగనన్న సురక్ష తదితర వాటిని ప్రజల్లోకి మరింత తీసుకెళతామన్నారు. సిఎం జగన్, మంత్రి పెద్దిరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ తనకు ఇచ్చిన బాధ్యతను నెరవేరుస్తామన్నారు. తనకు స్వాగతం చెప్పేందుకు ఇంత భారీ సంఖ్యలో పార్టీ క్యాడర్ జనం వస్తారని ఊహించలేదని చాలా సంతోషంగా వుందన్నారు. అనంతరం ఆ పార్టీ నాయకులు వేణురెడ్డి మాట్లాడుతూ తమకు స్వాగతం పలికేందుకు క్యాడర్ భారీ సంఖ్యలో తరలిరావడం చాలా సంతోషంగా వుందని హర్షం వ్యక్తం చేశారు. తాము అనుకున్న దానిలో 75 శాతం సాధించామన్న తృప్తి కలిగిందన్నారు. పోచనపల్లి వద్ద పెన్నానది బ్రిడ్జి నిర్మాణం , మార్కెట్ వద్ద దుకాణదారుల సమస్యలు తదితర వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. దీపికావేణు హిందూపురం వైసిపి ఇన్‌చార్జ్‌గా ఎంపిక కావడం రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి రేకెత్తించిన క్రమంలో ఆదివారం వారి కోసం ఏర్పాటు చేసిన భారీ స్వాగత ర్యాలీకి ఊహించిన దానికంటే సక్సెస్ అయిందని ఆ పార్టీ కార్యకర్తలు పేర్కొన్నారు.



ప్రసంగిస్తున్న వేణురెడ్డి

# పోలీస్ క్వార్టర్స్ నిర్మాణం ఎప్పుడో..!

**-దాదాపు రెండు పదుల సంవత్సరాలుగా వినియోగంలోలేని క్వార్టర్స్**

**-కొత్త క్వార్టర్స్ నిర్మాణానికి అంచనాలు తప్ప విడుదలకాని నిధులు**



శిథిలమైన పోలీస్ క్వార్టర్స్ భవనాలు

**ఉరవకొండ, జూలై 9 ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని పోలీస్ క్వార్టర్స్ పూర్తీగా శిథిలమై కూలడానికి సిద్దమయ్యాయి. దాదాపు 50 సంవత్సరాల క్రితం నిర్మించినట్లు తెలుస్తున్న సీఐ, ఎస్ఐ, సిబ్బంది క్వార్టర్స్ ఆలనా పాలనాలే పోవడంతో శిథిలావస్థకు చేరుకోవడంతో దాదాపు 20 సంవత్సరాలుగా వాటిని ఖాళీగా వదిలేశారు. శిథిలమైన పోలీస్ క్వార్టర్స్ స్థానంలో కొత్త క్వార్టర్స్ నిర్మాణం కోసం అధికారులు అంచనాలు రూపొందించి ప్రభుత్వాలకు పంపడం మినహా ఇప్పటివరకు అందుకు అవసరమైన నిధులు మాత్రం మంజూరు కావడంలేదు.

వివరాలు 2లో...



# నైరాశ్యంలో 'నైరుతి'

**- వర్షం కోసం ఎదురుచూస్తున్నరైతన్నలు**

**- ఆందోళనలో రైతాంగం**

**నల్లమాడ జూలై 09 ప్రభాతవార్త,**

ఈ ఏడాది వేరుశనగ పంటసాగు చేయాలని వర్షంకోసం ఎదురుచూస్తున్న రైతులకు నిరీక్షణ ఎదురవుతోంది. సీజన్ ప్రారంభంలో ఆలస్యంగానైనా వర్షాలు పడతాయేమోనని ఆశించిన రైతులు, వ్యవసాయాధికారులకు నైరుతిరుతు పవనాలు నైరాశ్యాన్ని మిగిలిస్తున్నాయి. బోరుబావుల కింద వేరుశనగ పంట సాగుతో కలిపి దాదాపు జిల్లా వ్యాప్తంగా సగానికి పైగా రైతులు వేరుశనగ పంటను సాగుచేయలేదు. గత కొన్నేళ్ళ నుండి వేరుశనగ పంట చేతికి అందకపోతు ఒడడంతో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా లక్షల హెక్టార్లలో సాగుభూములు పంటసాగుకు నోచుకోక బీడుభూములుగా దర్శనమిస్తున్నాయి. ఈ పరిస్థితిలో అష్టకష్టాలుపడి బోరుబావుల కింద పంటసాగు చేస్తున్న వేరుశనగ రైతులకు వరుణుడు ఊరించి ఊపిరితీస్తున్నాడు. ఒక్క పదును వర్షం పడితే వేరుశనగపంట సాగుచేద్దామనుకొనే రైతులకు వర్షాభావం కాటేస్తోంది. 15రోజుల్లో వర్షం కురవకపోతే వేరుశనగపంట సాగు సగానికంటే తక్కువగా నమో దయ్యే పరిస్థితి ఉంది. ఈ ఏడాది అప్పులు చేసి బోరుబావుల కింద పంటసాగు చేసినరైతులు ఈసారైనా అదృష్టం వరిస్తుందనే ఎంతో ఆశించారు. యధా లాపంగా అదేరూపంలో వరుణుడు మొహంచాటేస్తుండడంతో అదృష్టం కాటేస్తోందని రైతన్న ఆందోళన చెందుతున్నాడు. గత పదిరోజులుగా రుతుపవనాలు వస్తున్నాయనే ఆశతో రైతులు ఎదురుచూస్తున్నారు. ఎండలు తీవ్రతరంగా కాస్తుండడం, అందుకు తగ్గట్టు వర్షం కురవకపోవడంతో కొద్దిరోజు ల్లోనే సాగుచేసిన పంటల పరిస్థితి తారుమారవుతోందని రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. అప్పులు చేసి ధైర్యంగా పంటసాగు చేసిన రైతుల పరిస్థితి ప్రస్తుతం దయనీయంగా ఉంది. ఉమ్మడి అనంతపురం, సత్యసాయి జిల్లాల్లోని కొన్ని మండలాల్లో 2022కు చెందిన పంటనష్టపరిహారం కొంతమంది రైతులకు ఇప్పటికీ అందకపోవడంతో మున్ముందు ప్రభుత్వాలు సాయం చేస్తాయనే ఆశ రైతుల్లో కనిపించడంలేదు. పంటసాగు చేసిన వారికంటే పట్టణాలకు వలసవెళ్లిన వారి ఆర్థికస్థితే మెరుగ్గా ఉంటోందని కొందరు రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితే నెలకొంటే మునుముందు వ్యవసాయరంగం కుదేలు కావడం ఖాయంగా అగుపిస్తోందని పలువురి అభిప్రాయంగా ఉంది. ఏదిఏమైనా వారంరోజుల్లో ఒక్క పదును వర్షం పడితే తమకు ఊరటగా ఉంటుందని రైతులు ఎదురుచూస్తున్నారు. వ్యవసాయరంగాన్ని నమ్ముకొని తిరోగమనమౌతున్న తమ జీవనవిధానాలు మెరుగుపడడానికి ప్రభుత్వం పలు ప్రణాళికలు చేసి ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.


వార్త జాతీయ దినపత్రికకు

**రిపోర్టర్స్ కావలెను**

అశేష పాఠకుల ఆదరాభిమానాలందుకున్న వార్త జాతీయ దినపత్రికకు ఈ క్రింది సెంటర్లలో రిపోర్టర్లు కావలెను.

రాయదుర్గం ఆర్.సి. ఇన్‌ఛార్జ్, ధర్మవరం ఆర్.సి. ఇన్‌ఛార్జ్, కళ్యాణదుర్గం ఆర్.సి. ఇన్‌ఛార్జ్, రాప్తాడు, గోరంట్ల, గార్లదిన్నె, పెద్దవడుగూరు.

: అర్హతలు : డిగ్రీ ఉత్తీర్ణులై, స్థానికులై ఉండాలి. వయస్సు 40 సం॥ల లోపు

ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా & 3 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో 10-07-2023న ఉదయం 10 గం॥లకు ఈ క్రింది చిరునామాలో హాజరుకాగలరు

వార్త ప్రాంతీయ కార్యాలయం

డిసిఎంఎస్ కాంప్లెక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రక్కన, అనంతపురం.

: బ్యూరో : 9000931412

: బ్రాంచ్ మేనేజర్ : 9848996402

## ఉచిత కంటి శిభిరానికి విశేష స్పందన..!

**మడకశిర టౌన్, జులై 9 ప్రభాతవార్త**



పిల్లలకు పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ దినకర్

మడకశిర పట్టణంలోని శ్రీ సాయిబాబా దేవాలయం ఆవరణంలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిభిరానికి విశేష స్పందన లభించింది. అమలాపురం మండలం కీర్తిశేషులు డాక్టర్ నరసింహరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో డాక్టర్ నరసింహరావు తనయుడు డాక్టర్ దినకర్ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరానికి సాయిబాబా దేవాలయం ఆవరణంలో నిర్వహించిన కంటి వైద్య శిభిరానికి ఉదయం 9 గంటల నుంచి ఆంధ్ర, కర్ణాటక రెండు రాష్ట్రాల ప్రజలు నుంచి కూడా కంటిచికిత్స కొరకు మడకశిరకు రావడం జరిగింది. డాక్టర్ దినకర్‌తోపాటు మరికొంతమంది డాక్టర్లు కలిసి ఆస్ట్రామాలజిస్ట్‌ల ఈడి బోర్డులు, విజన్ బోర్డ్స్, కంటి ఏఆర్ మిషన్, ట్రైబ్ బాక్సులు, కంప్యూటర్‌లలోకి సంబంధిత తరువాత టెక్నాలజీతో ప్రజలకు ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అలాగే శస్త్రచికిత్సలు నిర్వహించడం, అవసరమైన వారికి శాంతిరామ్ కుకంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించబడతాయని డాక్టర్ దినకర్ తెలియజేశారు. అంతే కాకుండా ఇందులో ప్రత్యేకంగా శుక్లములకు ఆధునిక ఆపరేషన్, మెల్లకన్ను వారికి ఆపరేషన్, రెటీనా ఆపరేషన్, కార్నర్ ఆపరేషన్, గ్లూకోమా (కాసులు) కంటి ప్లాస్టిక్ సర్జరీ, చిన్న పిల్లల కంటి చికిత్స ఆపరేషన్లు, శుక్లాలు గుర్తించిన వారికి కంటి (కుట్లులేని ) ఆపరేషన్ నిర్వహించబడుతుందని, కాంటాక్ట్ లెన్స్, వంటి మొదలగు శస్త్ర చికిత్సలు, నిర్వహించబడుతాయని ఆయన తెలియజేశారు. ఆపరేషన్లు చేయించుకుని వారికి ఉచిత ఆధార్ కార్డు, అలాగే కంటికి సంబంధించిన కంటి వైద్య కార్డు తప్పక పుష్పకాలను తీసుకురావాలని ఆయన తెలియజేశారు. అలాగే భోజన వసతితోపాటు ఉచితంగా వాహనం మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. కీర్తి శేషులు డాక్టర్ నరసింహారావు, జ్ఞాపకార్థం ఈ కార్యక్రమంలో నిర్వహించారు. వైద్య శిభిరానికి తరలివచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని వారి కుటుంబ సభ్యులు డాక్టర్ దినకర్ తెలియజేశారు.

## వైసీపీ రాష్ట్ర బ్రాహ్మణ అధ్యన కమిటీ అధ్యక్షులు హేమ్మనూర్ సుదర్శన్ శర్మ



ఆలయంలో పూజలు చేస్తున్న సదర్శన్ శర్మ

**రొద్దం,జూలై 9,ప్రభాతవార్త**

జగన్మోహన్‌రెడ్డి ఆదేశిస్తే అందరు సహకారంతో ముందుకు వెళ్లా,అందరిని ఏకతాటిపై తీసుకోని వచ్చి వైసీపీ పార్టీని ముందుకు తీసుకెళ్లానని వైసీపీ రాష్ట్ర బ్రాహ్మణ అధ్యయన కమిటీ అధ్యక్షులు సుదర్శన్ శర్మ తెలియజేశారు. ఆదివారం రొద్దం లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు తీసుకోని అనంతరం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి రాబోవు 2024 ఎన్నికల్లో పెనుకొండ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా జగన్మోహన్‌రెడ్డి ఆదేశిస్తే నియోజకవర్గంలో ఉండే నాయకులను,కార్యకర్తలను అందరిని ఏకతాటిపైకి తీసుకోని వచ్చి తాను ఎమ్మెల్యేగా విజయం సాధించి జగన్మోహన్‌రెడ్డికి బహుమతి అందజేస్తాననన్నారు.నాకు ఎవరితోను ఎలింటి విభేదాలు లేదని వైసీపీ పార్టీలో అందరికీ సుపరిచితుడనని నన్ను బలపరిస్తే ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్తకు నా వంతు సాయం గాని,అండదండలు గాని ఎల్లప్పుడు ఉంటాయన్నారు.రాయలసీమ జిల్లాలో ఎక్కడ కూడా మా మతానికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన సందర్భం లేదని 2014,2019లతో కూడా పెనెకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆశించడం జరిగిందని,ఇప్పుడైనా నాకు న్యాయం చేస్తే పెనుకొండ కోటపై వైసీపీ పార్టీ జెండా ఎగురవేస్తామని అనాకనరు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## విహెచ్‌పి జిల్లా సభలకు తరలిన నాయకులు



సమావేశంలో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ నాయకులు

**అమరాపురం,జూలై 9,ప్రభాతవార్త**

సత్య సాయి జిల్లా విశ్వహిందూ పరిషత్ జిల్లా సమివేశమనకు అమరాపురం గ్రామానికి చెందిన విశ్వహిందూ పరషత్ జిల్లా కార్యదర్శి గోసాయి హరిప్రసాద్ తదితరులు నాయకలు తరలి వేళ్లారు.బత్తలపల్లి గ్రామంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నందు నిర్వహించిన ఈ సమావేశానికి దక్షిణ ఆంధ్ర బజరంగ దళ్ సంమోజక్ ప్రతాప్‌రెడ్డి,జిల్లా అధ్యక్షులు పులిచెర్ల వేణుగోపాల్,సహకార్యదర్శి వేదవ్యాసు,జిల్లా కార్యదర్శి జనార్ధన్,జిల్లా ప్రముఖులు రామ్మోహన్,శ్రీనివాసుల నాయుడు,జిల్లా ధర్మచార్య సంపర్థ్ ప్రముఖ్ బైసానీ శ్రీనివాస గుప్తా మరియు 9 ప్రఖండాల నుండి పరషత్ కార్యకర్తలు,45 మంది సభ్యులు పాల్గొన్నారు.

## రెండు నెలలుగా అందని కంది

**అగళి, జులై 9 ప్రభాతవార్త**

అగళి మంలంలో చౌకధాన్యపు డిపోల ద్వారా ప్రతి నెల బియ్యం, చెక్కెరతోపాటు కందిబేడలను సరఫరా చేస్తారు. గత రెండు నెలులగా కార్డు దారులకు కంది బేడలను కూడా సరఫరా చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో మైదాపిండి, ఉప్పు, వంటనూనె, చింతపండు, చెక్కెర, కందిబేడలతో ఐదారు వస్తువులను ప్రతి నెలా అందించే వారని ఇప్పుడు చూస్తే బియ్యం, చెక్కెరతో సరిపెడుతున్నారని, కంది బేడలను ప్రతి నెలా సరఫరా చేయాలని కార్డు దారులు కోరుతున్నారు.

## పార్టీకి కష్టపడినందున తప్పక న్యాయం చేస్తా

**- సోమనాథరెడ్డికి ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి హామి**

**అమరాపురం,జూలై 9,ప్రభాతవార్త**



ముఖ్య మంత్రిని కలసిన దృశ్యం

మడకశిర నియోజక వర్గంలో వైయ్యార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం కష్ట పడి పనిచేసిన విషయాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వైకాపా పార్టీ అదినేత జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి కళ్యాణ దుర్గంనకు విచ్చేసిన సందర్భంగా వైకాపా సీనియర్ నాయకుడు సోమనాథరెడ్డి తీసుకెల్లడంతో తప్పక న్యాయం చేస్తానని తన భార్య వన్నూరక్కకు ఎమ్మెల్యే కిటెక్ కేటాయించడంపై హామి ఇచ్చినట్లు ఆయన తెలిపారు.ముఖ్యంగా జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర పూర్తి అయ్యే వరకు అయన వెంట నడచినందున గుర్తింపు పోందారు.అదువిధంగా షర్మిళా పాద యాత్ర సమయంలో ఉద్యోగ రీత్యా ఆరోగ్య శాఖలో అమరాపురం మండలం నందు ఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న సోమనాథరెడ్డి భార్య వన్నూరక్క లస్ అప్ పెమెంట్ ద్వారా సెలవు పెట్టి షర్మిళ వంట నడచి పార్టీకి విదేయురాలుగా పనిచేసినట్లు ఆయన తెలిపారు.మడకశిర ఎస్సీ రిజవర్డ్ నియోజకవర్గం కాబట్టి ఎమ్మెల్యే టికెట్‌ను అశిస్తు ధరఖాస్తు ఇవ్వడం ద్వారా ముఖ్య మంత్రి జగన్‌కు పుష్ప గుచ్ఛాన్ని అందించి టికెట్ విషయాన్ని వివరించడంతో కచ్చితంగా న్యాయం చేస్తానని హామి ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.పార్టీలోని మడకశిరనియోజకవర్గంలోని ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశంలో పార్టీ అవిర్బావం నుండి చేసిన సేవలను జగన్‌కు వివరించారు.

## సీఎం జగన్‌ను కలిసిన జిబి శివకుమార్

**గుడిబండ, జులై 9 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రితో మాట్లాడుతున్న జిబి శివకుమార్

వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి జివి.శివకుమార్ ముఖ్యమంత్రి జగన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కళ్యాణ దుర్గంలో నిర్వహించిన బహిరంగ సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డిని గుడిబండ జిబి శివ కుమార్ కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు ఈ సందర్భంగా మడకశిర వైకాపాలో నెలకొన్న పరిస్థితులను వివరించారు. అలాగే గుడిబండ మండలంలోని చెరువులకు హంద్రీనీవా జలాలను అందించడానికి చొరవ తీసుకోవాలని కోరారు. అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఆయన వెంట మందలపల్లి సర్పంచు అశ్వత్ తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకాలువ రంగనాథస్వామి రథోత్సవంలో పాల్గొన్న గుండుమల తిప్పేస్వామి



రథోత్సవంలో పాల్గొన్న గుండుమల తిప్పేస్వామి

**గుడిబండ, జులై 9 ప్రభాతవార్త**

రొళ్ల మండల పరిధిలోని కె.బ్యాడిగెర గ్రామంలో శ్రీకాలువ రంగనాథస్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మడకశిర తేదేపా ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దాసిరెడ్డి, మాజీ ఆసుపత్రి కమిటీ చైర్మన్ గురుమూర్తి, మాజీ జడ్పిటిసి సన్నతిమ్మప్ప, మాజీ ఎంపిపి కాకి రాజన్న, కృష్ణప్ప, మాజీ వైస్ ఎంపిపి సిద్ధగంగప్ప, ప్రధాన కార్యదర్శి జిజి హట్టి ఈరన్న, టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు బ్యాడిగెరా మూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు దాసప్ప, రమేష్, నాగేంద్ర, డ్రైవర్ మూర్తి, క్లస్టర్ ఇన్‌చార్జ్ భరత్, కిరణ్, మోహన్, మంజు, గోపాలప్ప, నారాయణప్ప, మాజీ డీలర్ సోము, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొమ్మొకరిది.. సోకొకరిది అన్నట్టుంది ఈరన్న కథ

**- జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్**

**గుడిబండ, జులై 9 ప్రభాతవార్త**



మంజునాథ్

సొమ్మొకరిది సోకొకరిది అన్నట్టుంది ఈరన్న కథ అని తేదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ అన్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. వైకాపా చేపడుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుడిబండ మండలం మోరుబాగల్ పంచాయితీలో మడకశిర స్థానిక ఎమ్మెల్యే డా.పలమనేరు తిప్పేస్వామి తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడును, మడకశిర తేదేపా ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామిన విమర్శిస్తే మాజీ ఎమ్మెల్యే ఈరన్న స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామిని ఒక్క మాట కూడా అనకపోవడం దేనికి నిదర్శనమని మండి పడ్డారు. మడకశిర తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థిని నేనేనంటూ కల్లిబొల్లి మాటలు చెప్పుకుంటూ తేదేపా కార్యకర్తల్ని అయోమయాన్ని గుర్తిచేస్తూ పగలు తేదేపా రాత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తిరుగుతూ ఉన్న మద్దనకుంట ఈరన్న తేదేపా ద్రోహిగా మిగిలారంటూ విమర్శించారు. మడకశిర నియోజకవర్గంలోని ముఖ్య తేదేపా నాయకులు, కార్యకర్తలందరూ ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తుంటే ఈరన్న వారి పేటిఎం బ్యాచ్ ఎమ్మెల్యే డాక్టర్ పలమనేరు తిప్పేస్వామి ని విమర్శించలేదంటే దీనిని కుమ్ముక్కు రాజకీయం అనక ఇంకేమనాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే అవినీతిని, వ్యక్తిగత విమర్శలను ఖండించాలని లేదంటే పార్టీ నుంచి తప్పుకోవాలని తెలిపారు.

## బిసిల ప్రజా సింహగర్జనను విజయవంతం చేయండి



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**పుట్టపర్తిటౌన్, జులై 09, ప్రభాతవార్త**

విజయవాడలో ఈ నెల 23న జరిగే బిసి ప్రజా సింహగర్జనను విజయవంతం చేయాలని జిల్లా యాదవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా నాయకుడు వరప్రసాద్ ఆధ్వర్యంలో పుట్టపర్తి బస్టాండ్‌లో ప్రజా సింహగర్జన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రముఖ పారిశ్రామిక వేత్త పుంగనూరు రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఈ మహాసింహ గర్జన జరుగుతుందన్నారు. బిసి,ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీల రాజ్యాధికారమే లక్ష్యంగా జరిగే ఈ మహా గర్జనకు బిసిలందరూ విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. యాదవులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారి అభివృద్ధికి తగిన కార్యాలచరణ ఆ గర్జనలో ప్రకటిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నియోజకవర్గ నాయకులు దయ్యాల ఉమాపతి యాదవ్, కిరణ్ యాదవ్, అంగడి రాజాయాదవ్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంలో వ్యక్తి మృతి



విద్యుధాఘాతంతో మృతిచెందిన నసీం అహమ్మద్, నసీం అహమ్మద్ ఫైల్‌ఫోటో

**బత్తలపల్లి, జులై 10 ప్రభాతవార్త**

తన పొలంలో నుండి స్నేహితుని పొలానికి విద్యుత్ వైర్లు లాగుతున్న సమయంలో పైనున్న హైటెన్షన్ విద్యుత్ వైర్లు తగిలి విద్యుత్‌షాక్‌కు గురై అక్కడకక్కడే వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని కొత్తకట్ట గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు బత్తలపల్లిలో కాపురముంటూ ఆటోలు రిపేరు చేసుకుని నసీం అహమ్మద్ జీవనం సాగిస్తున్నాడు. మండలంలోని కొత్తకట్ట గ్రామంలో పొలం కొని సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఆదివారం తన స్నేహితుడైన వడ్డె వెంకటరమణ పొలానికి తన పొలం నుండి విద్యుత్ వైర్లు లాగుతున్నారన్నారు. ఆ సమయంలో తన చేతిలో వున్నన వైర్లు పైన వెళుతున్న విద్యుత్ లైనుకు తగలడంతో షాక్ గురై అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. అయినా బతికి వున్నాడని భావించి వెంకటరమణ తన సుమోలో ఆర్డీటి ఆసుపత్రికి తీసుకురాగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారన్నారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు వున్నారు. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సీయం సభను విజయవంతం చేసిన ప్రతిఇక్కరికి ధన్యవాదాలు

**- ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

**బ్రహ్మసముద్రం జూలై 09 ప్రభాతవార్త.**

సీయం సభను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి మండల కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయంలో అదివారం పత్రికా విలేకర్ల సమావేశం నిర్వహించి పత్రికాముకంగా మాట్లాడుతూ మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి రైతుదినోత్సం సందర్బంగా కళ్యాణదుర్గంలో ఏర్పాటు చేసిన సభకు విచ్చేసి రైతులకు ఉచిత పంటల భీమా సొమ్మును రైతుల ఖాతాలకు బటన్‌నొక్కి ప్రారంభించిన కార్యక్రమంకు మన కళ్యాణదుర్గం ఎంయల్ఎ,మంత్రి ఉషాశ్రీచరణ్ పిలుపుమేరకు మండల వ్యాప్తంగా రైతులు.కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున పాల్గోని సభను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.బ్రహ్మసముద్రం రైతుల జీవనాడొ అయిన భైరవానితిప్ప ప్రాజెక్టుకు సాగునీరు అందించే కార్యక్రమంకు భూములు కోల్పోయిన రైతులు పరిహారం 208 కోట్ల రైతుల ఖాతాలో జమా చేస్తానని రైతులకు చెప్పడం రైతులకు మరోవరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కన్వినర్ బసవరాజు,రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, పాలబండ్ల చంద్రశేఖర్,సర్పంచ్ గోవిందప్ప,జిన్నా మల్లికార్జున, మధు,హనుమంతరెడ్డి తదితరులు పాల్గోన్నారు

## ఘర్‌ఘర్‌క నారా చంద్రబాబు హమరా కార్యక్రమం విజయవంతం చేయండి

**అమరాపురం,జూలై 9,ప్రభాతవార్త**

మడకశిర పట్టణం నందు నేడు ఘర్ ఘర్‌క నారా చంద్రబాబు హమరా కార్యక్రమాన్ని యాదవ కళ్యాణ మండపము నందు మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులతో జిల్లా స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు అమరాపురం టీడీపీ మండల కన్వీనర్ గణేష్,మండల ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామ్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్ తెలిపారు.కావున సత్య సాయి జిల్లా నలుమూలల నుండి మరియు మడకశిర నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ మైనార్టీ సోదరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన వీరశైవపు నేతలు



ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న దృశ్యం

**శెట్టూరు, జులై 9 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గంలో నిర్వహించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలో భాగంగా బహిరంగ సభలో తాలూకాలోని వీరశైవపు చిరకాల కోరిక అయినటువంటి బసవ భవనమును గురించి స్థానిక శాసనసభ్యులు మంత్రి ఉషాశ్రీ చరణ్, వీర శైవులకు ఒక భవన కావాలని అడగడంతో లక్షలాది మంది సమక్షంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భవన నిర్మాణమునకు అధికారికంగా ప్రకటన చేయడంతో తాలూకాలోని వీరశైవులు అంతా ఎంతో సంతోషంతో ఉండటమే కాకుండా ఇంతటి కార్యక్రమానికి అడిగిన వెంటనే అధికారికంగా ఉత్తరాలు ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డిని అభినందనలతో ముంచేత్తడం జరిగింది. వైఎస్ఆర్ ఎక్కడో ఉన్న వీర సేవలను బిసి డిచేర్పించి వారికి ఒక భద్రత కల్పించడం జరిగింది. జగన్‌మోహన్‌రెడ్డి బసవ భవననిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేయడంతో శెట్టూరు మండలానికి సంబంధించి, వీరశైవ మండల అధ్యక్షులు మాజీ సర్పంచు బొమ్మ జి.రమేష్, వీరశైవ కులస్తులు బాంధవుల తరపున ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్‌కి ధన్యవాదాలు తెలియజేశారు.

## బ్లాక్ ఫంగస్ బాధితునికి చేయూతనిచ్చిన ఉపాధ్యాయుడు



బ్లాక్ ఫంగస్ బాధితునికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఉపాధ్యాయుడు

**శెట్టూరు, జులై 9 ప్రభాతవార్త**

శెట్టూరు మండలం మాకొడికి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులుగా పని చేస్తున్న బద్వేనాయక్ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఆపన్న హస్తం కోసం ఎదురు చూసే పేదల పాలిట ఆపద్బాంధవుడిలా ఆదుకునే మానవతా వాది ఉపాధ్యాయుడు బద్యే నాయక్, ఎవరికీ ఏ కష్టం వచ్చినా స్పందించి ఆదుకునే మనస్తత్వం ఉన్న వ్యక్తి బద్వేనాయక్. దీంతో నియోజకవర్గంలోని ప్రజలతో భా.. బద్యే నాయక్.. భళా అంటూ ప్రశంసలు పొందుతున్నారు. ఇందులో భాగగా కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధలోని కుందుర్పి మండలం ఎనుములదొడ్డి గ్రామానికి చెందిన బోయ మహ్మాదేవ కరోనా రక్కసితో బ్లాక్ ఫంగస్ భారినపడి లక్షలాదిరూపాయలు ఖర్చు చేసి వైద ్యయ చేయించుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది ఇప్పటికే రూ.12 లక్షల రూపాయలు అప్పులు చేసుకున్నారు. ఇల్లు గడవడమే కష్టంగా మారడంతో ఆనోటా.. ఈ నోటా పడి మూడు రోజుల క్రితం తన స్నేహితుడి ద్వారా ఉపాధ్యాయుడు బద్యేనాయక్ చెవిన పడింది. అంతే మూడు నెలల సరకులతోపాటు తన స్నేహితుడు సూర్య టైల్స్ ప్రొప్రైటర్ సురేష్‌తో కలిసి ఆ కుటుంబానికి బద్యేనాయక్ రూ.11వేలు విలువ చేసే వంట సామాగ్రి రూ.7వేలు నగదు అందజేయగా తన బాటలోనే ఆయన స్నేహితుడు సురేష్ రూ.13వేలు నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. దీంతో చుట్టుపక్కల గ్రామల ప్రజలు, మిత్రులు అభినందించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ.. చిన్నతనంలో నేను పడ్డ క ష్టాలు మరొకరు పడకూడదు అని తన వంతుగా సహాయం చేస్తూ, మిత్రుడితో కలిసి చేయిస్తున్నా అన్నారు. ఇలాంటి సమాజ సేవ కార్యక్రమాలు ప్రజల సహకారంతో మరిన్ని చేస్తా అన్నారు.

# పోలీస్ క్వార్టర్స్ నిర్మాణం ఎప్పుడో..!

మొదటిపేజీ తరువాయి...



విషకీటకాలకు నిలయంగా మారిన సీఐ, ఎస్ఐ క్వార్టర్స్

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో 1971లో పోలీస్ స్టేషన్ నిర్మాణం జరుగగా ఆ తరువాతే అధికారులు, సిబ్బంది నివాసం కోసం పోలీస్ క్వార్టర్స్‌ను అప్పటి సిబ్బంది సంఖ్యకు అనుగుణంగా పరిమితి సంఖ్యలో నిర్మించినట్లు తెలుస్తోంది. అందులో దాదాపు 30 సంవత్సరాలపాటు సిబ్బంది, అధికారులు నివాసముండగా ఆ తరువాత క్వార్టర్స్ పైకప్పుల నుండి సిమెంటు పెచ్చులూడి పడుతూ గోడలు సైతం నెర్రలు చీలడం, కిటికీలు తలుపులు ఊడిపోవడంతో వాటిని ఒకరి తరువాత ఒకరు వీడాల్సి వచ్చింది. అయితే వాటిని తాత్కాలిక ప్రాతిపదికనైనా మరమ్మతులు చేసి ఉంటే మరికొంత కాలం ఉపయోగపడే అవకాశం ఉండగా ఆ దిశగా సంబంధిత శాఖ చొరవ చూపలేదని చెప్పాలి. దీంతో దాదాపు 20 సంవత్సరాలుగా క్వార్టర్స్ నిరుపయోగంగా మారి నేడు పాడుబడ్డ పురాతన భవనాలను తలపించేలా పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని విష కీటకాలకు ఆవాసంగా మారిపోవడం విశేషంగా చెప్పాలి. ఇటీవల ఉరవకొండ పోలీస్ స్టేషన్ విభజన జరిగిన అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్, రూరల్ సర్కిళ్ళుగా విడిపోయాయి. వాటి పరిధిలో దాదాపు 50 మందికు పైగానే అధికారులు, సిబ్బంది పని చేస్తుండగా వారందరికీ ప్రస్తుతమున్న పాత క్వార్టర్స్ స్థానంతోపాటు విశాలమైన స్థలంలో నూతన క్వార్టర్స్ నిర్మించడానికి వీలున్నా అధికారులు ఆ దిశగా చొరవ చూపడంలేదని చెప్పాలి. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఈ మధ్యలో రాష్ట్ర హోం మంత్రిని కలిసి అర్బన్, రూరల్ పోలీస్ స్టేషన్లకు వేరువేరుగా నూతన భవనాలు నిర్మించాలని కోరిన విషయం తెలిసిందే. స్టేషన్లకు నూతన భవనాలతోపాటు అధికారులు, సిబ్బంది క్వార్టర్స్ సైతం నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సి ఉంది.

## దొంగలు పావురాలను కూడా వదలరా..?

**అగళి, జులై 9 ప్రభాతవార్త**

అగళి మండలంలో గుర్తు తెలియని దొంగలు పావురాలను కూడా వదలకుండా దొంగిలిస్తున్నారంటే ఇక ఏ వస్తువును,గొర్రెలు, మేకలు, కోళ్ల వంటి వాటిని వదులుతారా అంటూ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎంఎం పాళ్యం గ్రామానికి చెందిన కమలమ్మకు చెందిన ఐదు పావురాలను దొంగలు ఎత్తుకెళ్లారు. దీంతోపాటు సిలెండర్‌ను కూడా దొంగలు తస్కరించుకుని కమలమ్మ పూజలు కడుతూ జీవనం సాగిస్తోంది. పావురాలను పెంచుతుంటే వాటిని కూడా ఎత్తుకెళ్లారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. 15 రోజుల క్రితం నర్సాంబుది గ్రామంలో లక్ష్మీకాంత్‌కు సంబంది ద్విచక్ర వాహనాన్ని దొంగలు ఎత్తుకెళ్లారు.మండలంలో ఆవుల దొంగతనాలతోపాటు స్టార్టర్ మోటార్లు, చివరికి ఇంటిలో ఉన్న సిలిండర్లు, పావురాలను కూడా వదలని పరిస్థితి ఏర్పడింది. ఈ దొంగతనాలను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# దీపికావేణుకు అపూర్వ స్వాగతం

***మొదటిపేజీ తరువాయి...*** జరిగిన సభ నిర్వహించారు. తొలుత మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిచ్చికుక్కలాంటి వాడని విమర్శించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ సినిమాలపైన వున్న మోజు ప్రజాసంక్షేమంపై లేదన్నారు. ఏడాదికి ఒకటి నుండి రెండు మార్లు మాత్రమే వచ్చిపోతారన్నారు. తదుపరి దీపికావేణు మాట్లాడుతూ తనకు హిందూపురం ఇన్‌చార్జ్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగనన్న, మంత్రి పెద్దిరెడ్డి అన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. జగనన్న సంక్షేమ పథకాలతో రాబోయే ఎన్నికల్లో హిందూపురంలో వైసిపి జయకేతనం ఎగురవేసేలా పనిచేస్తామన్నారు. మీరు చూపుతున్న అభిమానం మరువలేనిదని అందరి సహకారంతో వైసిపిని ఇక్కడ మరింత పటిష్టం చేస్తామని దీపికావేణు పేర్కొన్నారు. అనంతరం ర్యాలీ భక్తకనకదాసు విగ్రహం వరకు కొనసాగింది. క్రేన్ సాయంతో గజమాలను కనకదాసు విగ్రహానికి వేసి నివాళులు అర్పించారు. సిపిసి సాదిక్ కూడా దీపికావేణుకు గజమాలతో సన్మానం చేశారు. దారి పొడవునా బాణసంచా మోతలు, డిజెలో జగన్, దీపికావేణుల పాటలతో హోరెత్తగా బెంగుళూరు నుండి ప్ర త్యేకంగా వచ్చిన కొయ్యబొమ్మల కళాకారులు అలరించగా



గొర్రెపిల్లను చూపుతున్న దృశ్యం

దాదాపు 50 మంది డ్రమ్స్ వాయిద్యకళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, వడ్డే అశోక్‌కుమార్ దీపికా వేణును భారీ పూల మాలలతో సత్కరించారు. ఈ కార ్యక్రమాల్లో కురుబ, రెడ్డి సామాజిక వర్గం ప్రతినిధులు, నాయకులు కొటిపి హనుమంతరెడ్డి, బాబురెడ్డి, ఆనంద్‌రెడ్డి, శ్రీరామిరెడ్డి, చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం మండల, పట్టణానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపిటిసిలు, మున్సిపల్‌కౌన్సిలర్లు, తదితరులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.



చిలమత్తూరు నుండి ఎంపిపి బైకుర్యాలీ దృశ్యం



భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

03ATP09_03ATP09.qxd 09-07-2023 PM 11:07 Page 1



# ఎర్రజెండా ముసుగులో కబ్జా దారుడు

## - ఖాళీ స్థలంలో ఖర్చీఫ్ - పేదల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు - చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

కదిరి టౌన్, జులై 9 ప్రభాతవార్త

కబ్జా దారులు విరుచుకు పడుతున్నారు. ఖాళీ స్థలం కనపడితే చాలు వాలిపోతున్నారు. వంశం చేసుకునేందుకు కుయుక్తులుపడుతున్నారు. ప్రభుత్వ స్థలాన్ని సైతం సొంతం చేసుకునేందుకు వెనకాడటం లేదు. విలువైన స్థలాన్ని తమ ఖాతాల్లో వేసుకునేందుకు ప్రణాళికలు రచించారు. అయినా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. దీంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా విలువైన ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కానుంది. కిందిస్థాయి అధికారులు, సిబ్బంది అంతులేని నిర్లక్ష్యంతో ప్రభుత్వ స్థలాలకు రక్షణ కరువైందని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీగా ప్రభుత్వ స్థలం కనిపిస్తే చాలు కదిరిలో కమ్యునిస్టు పార్టీకి చెందిన ఒక నాయకుడు ఖర్చీఫు వేసేస్తున్నాడు. ప్రశ్నించేవారు లేకపోవడంతో ఏమవుతుందిలే అన్న ధీమాతో పట్టణంతోపాటు రూరల్ మండల పరిధిలోని పలు చోట్ల ప్రభుత్వ స్థలాలను కబ్జా చేశారు. పట్టించుకోవాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహారిం చడంతో ఇంకేముందిలే అన్నధీమాతో ఎర్రజెండా ముసుగులో అంతులేని అవినీతి అక్రమాలకు పాల్పడుతూ మరోవైపు ఖాళీ స్థలాల్లో జెండాలను పాతి మరికొన్ని రోజుల తర్వాత జెండాలు పీకే విసిరేసి, ఆ స్థలాన్ని తనఖాతాల్లో వేసుకుంటున్నాడు. పట్టణంలోని సర్వే నెంబర్ 479లో ఒక పార్టీ పేరుమీద కాలనీ ఏర్పాటు చేశారు. ఆ కాలనీలో పేదలు ఇల్లు నిర్మించుకున్నారు. ప్రభుత్వం ఆ పార్టీ సీనియర్ నాయకులు మరో ముందడుగు వేసి మౌలిక సదుపాయలు కల్పిం చారు. అయితే ఆ కాలనీలో ఖాళీ స్థలాలపై ఆ నాయకుడికి కన్ను పడింది. కొన్ని స్థలాలను కబ్జా చేసినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అదే విధంగా 148, 149 సర్వే నెంబర్లలో బిందెల ఫ్యాక్టరీ సమీపంలో కొంత స్థలాన్ని కబ్జా చేసి గుడిసెలు ఏర్పాటు చేశాడు. కొన్ని రోజుల తర్వాత బంగారు నగల వ్యాపారస్తులతో డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ప్రస్తుతం ఆ స్థలం ఏమైందో, ఎవరి చేతిలో ఉందో కొసమెరుపు. సర్వే నెంబర్ 1738-1ఎ1లో గతంలో పేదల కోసం రెవెన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేశారు. పేదలకు పట్టాలు ఉన్నప్పటికీ పుట్టపర్తి నియోజ కవర్గం లోని ఓబులదేవర చెరువు నల్లమాడకు చెందిన కొంత మంది దౌర్జన్యంగా అక్రమంగా గుడిసెలు ఏర్పాటు చేసినట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సర్వే నెంబర్ 188లో రియల్ ఎస్టేట్‌కు చెందిన పట్టా స్థలంలో అక్రమంగా చొరబడి గుడిసెలు ఏర్పాటు చేశాడు. దీంతో వివాదా స్పదంగా మారింది. ఈ విషయంపై రియల్టర్ ఆపార్టీకి చెందిన పెద్దల దృష్టికి తీసుకెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. సర్వే నెంబర్ 400 -ఏలో కుటాగుల రైల్వే గేటు వద్ద గుడిసెలు ఏర్పాటు చేసి పేదలకు ఇస్తామని ఆశచూపి, వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూ లు చేసినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతు న్నాయి. మరి కొన్ని చోట్ల ఇదే తతంగాన్ని నడిపినట్లు సమాచారం. పెద్ద బడానాయకులు కూడా కమ్యునిస్టు నాయకుల చేతిలో మోసపోయినట్లు సమాచారం. ఇంటి పట్టాలు ఆశచూపి వారి వద్ద నుంచి కూడా డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం వినిపిస్తోంది.



సర్వే నెంబర్ 1738-1ఎ1లో అక్రమంగా గుడిసెలు వేసిన దృశ్యం

**అంతా ప్రేక్షకులే.. :** ఖాళీ స్థలంలో ఖాళీగా ప్రభుత్వ స్థలం కనపడితే చాలు కమ్యునిస్టు పార్టీకి చెందిన నాయకుడు కర్చీఫు వేసేస్తున్నాడు. పలు చోట్ల ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు అంతా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నట్లు పట్టణంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి కమ్యునిస్టు నాయకునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**పేదల నుంచి భారీ మొత్తంలో వసూళ్లు.. :** ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని నమ్మబలికి పేదల నుంచి కమ్యునిస్టు పార్టీ నాయకులు పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొందరికి పట్టా ఇవ్వకపోవడంతో ఏం చేయాలో దిక్కుతోచక మిన్నకుండిపోయే పరిస్థితి నెలకొంది. పట్టించుకోవాల్సిన అధికారులు, ప్రజా ప్రతినిధులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో పేదలు ఇంటి పట్టాలు రాక అప్పుల బాధతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని పేదలు మొరపెట్టుకున్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతస్థాయి అధికారులు స్పందించి ఆ నాయకుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఉమ్మడి పౌరస్మృతి పేరిట కుట్రలు చేస్తే సహించం- ఆర్సీపి, ఆప్కీ ఆవాజ్

ఓబుళదేవరచెరువు, జూలై 9, ప్రభాతవార్త : నరేంద్రమోది సారథ్యంలోని బిజెపి ప్రభుత్వం ఉమ్మడి పౌరస మృతి పేరిటి దేశంలో కుట్రలు చేస్తే సహించేది లేదని ఆర్సీపి, ఆప్కీ ఆవాజ్ నాయకులు కే ంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఆదివారం స్థానిక ఆర్సీపి కాలనీలో పుట్టపర్తి డివిజన్ కార్యదర్శి మున్నా ఆధ్వర్యంలో మండల స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్సీపి జిల్లా కార్యదర్శి దేవర నాగన్న, ఆప్కీ ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఇలియాజ్, ఆర్‌వైఎఫ్ అరుణ్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పౌరస్మృతి పేరిట కొత్త నాటకానికి తెరలేపింద న్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలను ఎదగనీయకుండా బిజెపి పెద్దలు నీతిమాలిన రాజకీయ ఎత్తుగడ అన్నారు. దీనిపై ఆయా వర్గాలు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. యుసీసి చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 29, 30 తేదీల్లో కడపలో నిర్వహించే బహిరంగ సభకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇదే సందర్భంలో ఆర్సీపి ఓడీచె రువు మండల కార్యదర్శిగా బి శశికుమార్‌ను ఏకగ్రీవంగా ఎంపికచేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా శశికుమార్ మాట్లాడుతూ పుట్టపర్తి డివిజ న్‌లో భూమిలేని నిరుపేదలకు ప్రతి కుటుంబానికి 3 ఎకరాల వ్యవసాయ భూమిని కేటాయించి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ప్రతి యేటా జనవరిలో జాబ్ క్యాలెండ్ విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా మని చెప్పిన జగన్ మాట తప్పారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించి రైతులకు ద్రోహం చేశాడన్నారు. రైతు సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ నాలుగేళ్ల వుతున్నా ఓడీచెరువు మండల రైతులకు పంటల బీమా అంది చడంలో విఫలం అయ్యాడన్నారు. రాష్ట్ర ంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నా యని దిశ చట్టం ఎంత మందిపై కేసులు నమోదు చేసి శిక్షించారో ప్రజలకు వివరించాల న్నారు. జగన్ సంక్షేమం పేరిట ఒ వైపు బటన్ నొక్కి మరో వైపు ధరల పెంచి రాష్ట్ర ప్రజలపై పెనుభారాన్ని మోపుతున్నాడని విమర్శించారు. సమావేశంలో పెనుగొండ, హిందూపురం డివిజన్ కార్యదర్శులు అంజినమ్మ, వెంకట లక్ష్మమ్మ, ఆర్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్సీపి నాయకులు

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

## - మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, జూలై 9, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఎళ్లవేలలా తాను అండగా ఉంటానని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి భాదిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ఓడీ చెరువు మండలంలో ఆదివారం పల్లె విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా చింత మానుపల్లిలో టిడిపి కార్యకర్త కుటుంబంలో జరిగిన దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. అల్లాపల్లి పంచాయితీ పరిధిలోని కొక్కంటివారిపల్లిలో టిడిపి కార్యకర్త చంద్రాయుడు అలాగే బాలప్పగారిపల్లికి చెందిన లక్ష్మన్నలు అనారోగ్యంతో మృతి చెందారు. వారి గ్రామానికి వెళ్లి మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాల్ని ఓదార్చి ఒక్కొక్క కుటుంబానికి రూ 5 వేలు ఆర్థిక సాయం అందచేశారు. వేమారెడ్డి పల్లిలో పాత్రికే యుడు బుద్దల గోపినాథ్‌రెడ్డి కుమార్తెను పరామర్శించారు. పల్లె వెంట మండల పార్టీ కన్వనర్ జయచంద్ర, శివారెడ్డి, రాజారెడ్డి, హనుమంతరెడ్డి, డ్రిప్పు నాగరా జు, మీ సేవ సుధాకర్, ఆర్ఎంపి క్రిష్ణమూర్తి, అక్కులప్ప తదితరులు ఉన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందచేస్తున్న పల్లె

# ప్రజా సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలి

ఓబుళదేవరచెరువు, జూలై 9, ప్రభాతవార్త : బోడే రామచంద్రయాదవ్ నేతృ త్వంలో ఈనెల 23వ తేదీన విజయవాడలో నిర్వహించే ప్రజా సింహగర్జన భారీ బహిరంగ సభను విజయ వంతం చేయాలని యాదవ సంఘం నాయకులు పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ప్రజా సింగహగర్జన పోస్టర్లును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... భద్రత, భవిత, ఆత్మ గౌరవం నినాదంతో బడుగు జీవుల బాగుకోసం, అన్న దాత భరోసా కోసం, ఆడపడుచుల భద్రత కోసం, యువత భవిత కోసం, అరాచక పాలనపై పోరు, దోపిడీ నేతలపై తిరుగు బాటు, రాష్ట్ర ప్రజల అభ్యు న్నతి కోసం రామచంద్రయాదవ్ గారు తలపెట్టిన ప్రజా సింహగర్జన భారీ సభకు యువకులు, రైతులు, కర్షకులు, మహిళలు పెద్ద పెత్తున తరలిరావా లని వారు కోరారు. కార్యక్రమంలో వరప్రసాద్, కంచి సురేష్‌యాదవ్, డ్రిప్పు నాగరాజుయాదవ్, రాజగోపాల్ యాదవ్, శివనారాయణ యాదవ్, శ్రీనివాసులు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లును ఆవిష్కరిస్తున్న నాయకులు

# ఘనంగా ఎబివిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కదిరి, జులై 9 ప్రభాతవార్త

పట్టణంలోని అఖిల భారత విద్యార్థి పరిషత్ నాయకులు ఆది వారం ఏబివిపి 75 ఆవిర్భావ దినో త్సవ వేడుకలను ఘనంగా జరు పుకున్నారు. ముందుగా ఏబి విపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంతపు రం విభాగ్ కన్వీనర్ ప్రతాప్ మాటా ్లడుతూ.. స్వామి వివేకానంద ఆశ యాలే వారసత్వంగా, దేశ భక్తియే ఊపిరిగా, ప్రాణంగా అమరవీరుల స్ఫూర్తిగా దేశాన్ని విశ్వగురువుగా మార్చడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నా మన్నారు. విద్యార్థులను నాయకులుగా, దేశ సారథులుగా నిశ్వార్థంగా విద్య, సామాజిక, జాతీయ సంస్థలపై నిరంతరం పోరాడుతున్నామన్నారు. విద్యార్థుల సమ స్యలపై ముందుండి పోరాడుతున్నామని ఈ సందర్భంగా ఆయన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వాసుదేవ్, ప్రసన్న, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రతాప్

# వైభవంగా గొడ్డేమ్మతల్లికి పూజలు

అమడగూరు,

జూలై 9 ప్రభాతవార్త

భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంలా, సంతానదేవిగా పేరు గాంచిన నిలువురాతిపల్లిలో వెలసిన గొడ్డేమ్మతల్లికి గ్రామస్తుల సహకారంతో ప్రతి ఏటా ఆషాడమాసంలో ఆనవాయితీగా నిర్వహించే పెద్దపూజ కార్యక్రమంలో 3 ఆదివారాల పాటు గ్రామ దేవత గొడ్డేమ్మతల్లికి 101 బిందెలతో జలాభిషేకంతో పాటు పూల మాలలు, కాయ కర్పూరం, ఫల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేసి మహా మంగళహారతి ఇచ్చి జంతుబలి చేసి వైభవంగా పూజా కార్య క్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# మంగళవారం నాడు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశం

అనంతపురం, జులై 9 ప్రభాతవార్త

అనంతపుర నగర పాలక సంస్థ ద్వారా నగర ప్రజలకు సరఫరా చేసే త్రాగునీరు మెయిన్ పంపింగ్ లైన్ జల్లిపల్లి టోల్ గేట్ వదద లీకేజ్ కారణంగా మరమ్మత్తులు చేపట్టనున్నారు. ఈ కారణంగా మంగళవారం సాయంత్రం అందించే కాలనీలకు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నది. కావున నగర ప్రజలు గమనించి సహకరించగలరని నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేయడమైంది.

# పల్లె పాదయాత్రను విజయవంతం చేయండి

## - యువగళం 2వేల కిమీ పూర్తయిన కారణంగా సంఘీభావం

ఓబుళదేవరచెరువు, జూలై 9, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అధికార పార్టీ అరాచక పాలనను ఎండగడుతూ చేపట్టిన యువగళం పాదయాత్ర 2 వేల కిలోమీటర్లను పూర్తి చేసుకున్న సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి నిర్వహించే సంఘీభావ పాదయాత్రను విజయవంతం చేయాలని తేదేపా మండల పార్టీ కన్వీనర్ జయచంద్ర ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర 2 వేల కిమీ పూర్తి అయిన సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని మహమ్మదాబాద్ క్రాస్ నుంచి ఓడీచెరువు తహశీల్దార్ కార్యాలయం వరకూ పాదయాత్ర చేపట్టనున్నారన్నారు. కనుక ఈ సంఘీభావ పాదయాత్రకు మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు.

# జిపిఎస్‌ను అంగీకరించేది లేదు

## - రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప

అనంతపురం న్యూటౌన్, జులై 9 ప్రభాతవార్త

సిపిఎస్ స్థానంలో జిపిఎస్ ప్రవేశపెట్టాలనుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, జిపిఎస్‌ను అంగీకరించేది లేదని ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప స్పష్టం చేశారు. స్థానిక రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్‌లో జరిగిన యుటిఎఫ్ విస్తృత కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. జిపిఎస్‌లో కొత్తదనం ఏమీ లేదన్నారు. సిపిఎస్ పథకంలోనే కొన్ని మార్పులు చేసి జిపిఎస్‌గా నామకరణం చేశారని తెలిపారు. ఈ పథకంలో భాగంగా ఉద్యోగి తన వేతనంలో 10 శాతం ప్రభుత్వానికి చెల్లించాలని 33 శాతం పెన్షన్ ఇస్తామని ప్రభుత్వం చెబుతుం దని పేర్కొన్నారు. ఉద్యోగికి చివరి వేతనంలో సగభాగం పెన్షన్‌గా ఇస్తారని ఉద్యోగి ఎలాంటిచందా చెల్లించిన అవసరం లేదని అందువల్ల ఓపిఎస్ మాత్రమే అమలు చేయాలని కోరారు. అనంతరం జిల్లా ప్రధాన కా ర్యదర్శి గోవిందరాజులు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సి.లింగ మయ్య, గౌరవ అధ్యక్షులు యస్‌వివి రమణయ్య, ఉపాధ్యక్షులు ఆర్.రామ్ప చౌదరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ, జిల్లా కార్యదర్శి రవికుమార్, సంజీవ్‌కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరా యుడు, వివిధ మండలాల అధ్యక్షప్రధాన కార్యదర్శులు హాజరు కావడం జరిగింది.



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప

# రాష్ట్ర రజక సంఘం పోస్టర్లు విడుదల

యాడికి,

జూలై 9 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రజక సంఘం వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర నాయకులు రజక సంఘం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రజక సంఘం రాష్ట్ర నాయకులు లింగమయ్య మాట్లాడుతూ రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చాల ని రజకుల కార్పోరేషన్‌కు నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్రంలో రజకులకు రావాల్సిన నిధులు రాక పోగా రాష్ట్ర వ్యాప్తంగా రజకులకు కావాల్సిన దోభీ ఘాట్లు ఏ ఒక్కటి గాని నిర్మాణం చేయలేకపోయిందని ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి ప్రతి ఒక్క రజకుడు ఇంటిలో కరెంట్ ఇస్త్రీ పెట్టెతో వృత్తి చేసుకోవాలని, కరెంట్ బిల్లు రజకులకు ఎక్కువ వస్తోందని, రజకులు కట్టలేని స్థితిలో వున్నారని వారికి 150 యూనిట్లు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలన్నారు. రజకులకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రజకులకు పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా రజక వృత్తిదారుల సమైక్య వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, ఉపాధ్యక్షులు నాగప్ప, జిల్లా నాయకులు సిరాజు, రజక నాయకులు రాము డు, సూరప్ప, గిరి, చలపతి, విశ్వనాథం, వాసు, రమణ, రమేష్, వెంకటేష్, సుంకన్న, రంగనా యకులు, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న రజక సంఘం నాయకులు

# ఆలయం అభివృద్ధికి రూ.80 వేలు అందజేత



రూ.80 వేలకు రశీదు అందచేస్తున్న దృశ్యం



స్వయంభువు శ్రీచెన్నమయ్యస్వామి

యాడికి, జూలై 9 ప్రభాతవార్త

మండలంలోని రామన్న గుడిసెలు గ్రామ సమీపంలోని కొండల్లో వెలసిన శ్రీచెన్నమయ్య స్వామి ఆలయం అభివృద్ధి కొరకు యాడికి గ్రామానికి చెందిన దాసరి క్రిష్ణ ఆలయ అర్చకులు దాసరి రామానాయుడుకు 80 వేల రూపాయలను అందచేశారు. స్వయంభువుగా వెలసిన శ్రీచెన్నమయ్యస్వామి ఆలయం అభివృద్ధికి అర్చకులు రామానా యుడు తీవ్రంగా కృష్టి చేస్తన్నట్లు, ఆలయానికి విద్యుత్ సౌకర్యం కొరకు అనంతపురం ఎంపి తలారి రంగయ్య ఆదేశాలతో అధికారులు స్పందిం చినట్లు, భక్తుల సౌకర్యార్థం మరింత అభివృద్ధి చేయాలనదే తన అభిమ తమని అర్చకులు పేర్కొన్నారు.

# శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలో అన్నదానం

అమడగూరు,

జూలై 9 ప్రభాతవార్త

మండలంలోని శ్రీమాతృశ్రీ వృదా ్ధశ్రమంలో ఆదివారం అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కువైట్‌లో రోడ్డు ప్రమాద ంలో మృతి చెందిన తన మిత్రుడు నాగరాజు ఆత్మ కుశాంతి చేకూ రాలని వైసిపి యువనాయకులు, గల్ఫ్ అండ్ ఇండియా గ్రూప్ అధ్యక్షులు శివానం దరెడ్డి వృద్ధులకు అన్న దాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా బ్యాంకు మేనేజర్ మల్లి కార్జున, స్వాతి దంపతులు తమ కుమారుడైన శ్రేయాస్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్య క్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకురాలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



భోజనం చేస్తున్న వృద్ధులు

# ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధకు స్వాగతం పలికిన పద్మశాలీయులు

అనంతసురం రూరల్,

జూలై 09 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అనంత జిల్లాకు విచ్చేసిన సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు రూరల్ మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం పద్మ శాలీయులు,టిడిపి నాయ కులు ఘన స్వాగతం పలికి ఆమెకు పుష్పగుచ్చాం అందజేసి శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మినరసింహులు,కుమ్మర శాలివాహన సాధికార కన్వీనర్ భానుగోట రామాంజినేయులు,బిసి సెల్ జిల్లా అధికార ప్రతినిధి దలవాయి వెంకట నారాయణ,నగర అధ్యక్షులు సిమెంట్ పోతన్న,నాయి బ్రమ్మణ సంఘం నగర అధ్యక్షులు కడియాల కొండన్న తదితరులు.



ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధకు స్వాగతం పలుకుతున్న పద్మశాలీయులు.

# బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగలి

## - విద్యార్థులకు సోషల్ వెల్ఫేర్ జేడి సూచన

అనంతపురం న్యూటౌన్, జులై 9 ప్రభాతవార్త

.ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను బాగా సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయిలో ఎదగాలని సోషల్ వెల్ఫేర్ జేడీ మధుసూధన్‌రావు కోరారు. చదువుకు పేదరికం అడ్డుకాదన్నారు. సెల్ఫోన్లను మంచికి వినియోగించుకోవాలన్నారు. జీవితంలో పదో తరగతి ఒక మలుపు అన్నారు. చదువుకుంటే ఏమి అవుతారో అన్నది మీ కళ్లముందే కనిపిస్తుందన్నారు. హాస్టల్ పూర్వ విద్యార్థులు ఏబిసిడబ్ల్యూఓ సుభాషిని, రంగమ్మ, లైబ్రేరియన్ కార్యదర్శులు ఆది లక్ష్మి, వసుంధర, కమలమ్మ, రేణుక, అనస్యూ, సరస్వతమ్మ, సరస్వతి, ఇతరులు కలిసి మా ట్లాడుతూ.. తాము ప్రభుత్వ హాస్టల్స్‌లోనే చదువుకుని ఈ స్థాయికి వచ్చా మని, మీరు కూడా బాగా చదువుకుని ఉద్యోగులుగా స్థిర పడమన్నారు. ఈ హాస్టల్‌లో చదివి తాము తిరిగి ఈ హాస్టల్స్‌కి అధికారుల హోదాలో రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జెడిని సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

# రోడ్డు భద్రత నియమాలను పాటించండి

## - ఇటుకలపల్లి సిఐ మోహన్

ఎ స్ కె య యూ, జూ లై 9,ప్రభాతవార్త: రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా ప్రమా దాలను అరికట్టవచ్చని విహన దారులకు ఇటుకల పల్లి సిఐ మోహన్ సూచిం చారు.ఆదివారం ఇటుక లపల్లి సర్కిల్ పరిధిలోని 44వ జాతీయ రహదారిపై వాహనాలను సిఐ మెహన్ తనిఖీలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు పలు సూచనలు చేశారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉన్న పలువురిని సున్నితంగా మందలించి,తప్పక డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని సూచించారు.సిఐ వెంట కానిస్టేబుల్ రవి నాయక్,పోలీసులు ఉన్నారు.



వాహనాలను తనఖీ చేస్తున్న సిఐ మోహన్

# సౌభాగ్యసింధూ అనాధాశ్రమానికి క్యారంబోర్డు వితరణ

తాడిపత్రిఅర్బన్,

జూలై 9 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీనివాస పురంలో వున్న సౌభాగ్యసింధూ అనాధాశ్రమానికి రుద్రశక్తి అర్బన్ రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో క్యారంబోర్డును వితరణ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపకులు భీమిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ అనాధాశ్రమంలోని పిల్లలు సరదాగా ఆడుకోవడానికి ఉపయోగంగా వుంటుందన్న ఉద్దేశ్యంతో ఈ క్యారంబోర్డును అందచేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, అనాధాశ్రమంలోని పిల్లలు పాల్గొన్నారు.



చిన్నారులకు క్యారంబోర్డు అందచేస్తున్న భీమిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి

# నేడు గడపగడపకు మన ప్రభుత్వం

యల్లనూరు, జూలై 9 ప్రభాతవార్త

మండలంలోని పాతపల్లి, కృష్ణాపురం గ్రామాల్లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ వీర్రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆయన తెలియచేశారు.



ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

# వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి,

జూలై 9 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలో వున్న లీలావతి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఆదివారం అంజుమ్‌యాహిన్ జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో యాహిన్ కుటుంబసభ్యులు షబానా, నూర్, ఆశ్రమ నిర్వాహకురాలు కృష్ణవేణి, వృద్ధులు పాల్గొన్నారు.



వృద్ధురాలికి భోజనం వడ్డిస్తున్న దృశ్యం

# జూదరులు అరెస్ట్ - రూ.6100 స్వాధీనం

పుట్లూరు, జూలై 9 ప్రభాతవార్త

మండలంలోని సంజీవపురం గ్రామంలో జూదమాడుతున్న వారిని ఆదివారం అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు దాడులు జరిపి జూదమాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 6,100 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# చైన్‌స్నాచర్ అరెస్టు



నిందితున్ని అరెస్టు చేసిన దృశ్యం

అనంతపురం, జులై 9 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం నగ రంలో చైన్‌స్నాచింగ్‌కు పాల్ప డిన నిందితున్ని పోలీసులు అరె స్టు చేశారు. ఈ కేసుకు సంబ ంధించిన వివరాలను ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావే శంలో అనంతపురం నగర డీఎస్పీ ప్రసా దరెడ్డి, రూరల్ డీఎస్పీ శివారెడ్డిలు వెల్లడించారు. అనంతపురం నగరంలో వడ్డే మంజుళ రామకృష్ణ తన భార్యా, ఇద్దరు ఆడపిల్లలతో నివసిస్తున్నాడు. గుత్తిరోడ్డులోని ఎల్ఎస్ఎన్ డీజిల్ మెకానికల్‌గా పని చేస్తున్నాడు. మెకానిక్ పని వల్ల వచ్చే డబ్బులు కుటుంబ పోషణ కోసం సరిపోలేదు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. తెలిసిన వారి వద్ద రెండు లక్షల రూపాయలపైన అప్పు చేశాడు. సులువుగా ఎలాగైన డబ్బు సంపాదించాలని చైన్‌స్నాచింగ్‌కు పథకం పన్నాడు. ఈ నెల 8వ తేదీన అనంతపురం నగరంలోని చంద్ర ఆస్పత్రి వెనుక సందులో ఒంటరిగా నడు చుకుంటు వెళ్తున్న మహిళ ఒమెడలో ఉన్న ఒక తులం బంగారు చైనును లాక్కుని పోయాడు. ఈ విషయాన్ని సీరియ స్‌గా పరిగనించిన పోలీసులు సిసిఎస్ పోలీసుల సహాయంతో రెండు గంటల్లో కేసును ఛేదించారు. నింది తున్ని నడిమివంక వద్ద పట్టుకున్నారు. చోరీ కాబడిన చైన్‌ను రికవరీ చేశారు. ఈ నిందితున్నిపై త్రీటౌన్‌లో కూడా కేసు నమోదు అయినట్టు గుర్తించారు. నిందితున్ని పటుకోవడంలో చాక చక్యంగా వ్యవహరించిన పోలీసులను అని ల్, ప్రసాద్, రంజిత్‌లను ఎస్పీ, డీఎస్పీలు, సిఐలు అభినందించారు. వారికి రివార్డులు అందజేశారు.

# కర్ణాటక ఓపెన్ యూనివర్సిటీలో ఆగస్టు వరకు అడ్మిషన్లు

## - యూనివర్సిటీ ఛాన్సలర్ డా.శరణప్పవైద్యనాథ్ హలసే

బళ్లారి, జూలై09, ప్రభాతవార్త ; రాష్ట్రంలోని 134 స్టడీ సెంటర్లు కలిగిన కర్ణాటక ఓపెన్ యూనివర్సిటీలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ, పీజీ కోర్సుల్లో అడ్మిషన్లు ప్రారంభించినట్లు, ఆగస్టు నెల వరకు అడ్మిషన్లకు అవకాశం ఉంటుందని కర్ణాటక ఓపెన్ యూనివర్సిటీ ఛాన్సలర్ డా.శరణప్పవై ద్యనాథ్ హలసే తెలిపారు. స్థానిక పత్రికా భవన్‌లో ఆదివారంనాడు పత్రికా గోష్టిలో మాట్లాడిన ఆయన బళ్లారితో పాటు రాష్ట్రంలో 34 ప్రాంతీయ కేంద్రాలతో పాటు 134 స్టడీ సెంటర్‌లు ఉన్నట్లు పేర్కొన్నా రు. పీయూసీ పాసైన విద్యార్థులు అవసరమైన సర్టిఫికెట్లతో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని, ప్రాంతీయ కేంద్రాల్లో సర్టిఫికెట్ల పరిశీలన చేయిం చుకొని ఆన్‌లైన్‌లో ఫీజులు చెల్లించవచ్చునని, పరీక్షలు, వారాంతపు క్లాసులు ప్రాంతీయ కేంద్రాల్లో జరుగుతాయన్నారు. ప్రతి తాలూకాలో స్టడీ సెంటర్‌లు తెరవ నున్నట్లు తెలిపిన ఆయన, బోధనా రుసుములో బీపీఎల్ కార్డులు కలి గిన మహిళలకు, మాజీ సైనికులకు 15 శాతం, ఆటో డ్రైవర్లు, ఆర్టీసీ బ స్సుల సిబ్బంది వారి కుటుంబాల పిల్లలకు 25 శాతం అడ్మిషన్ల ఫీజులో రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. ట్రాన్స్‌జెండర్స్, దృష్టిదోషం ఉన్న వారికి, కోవిడ్ కారణంగా మృతి చెందిన వారి పిల్లలకు పూర్తిగా ఫీజు మినహాయింపు ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలోని 9 జిల్లా కేంద్రాల్లో స్టడీ సెంటర్‌లకు సొంత భవనాలు ఉన్నాయని, ప్రతి జిల్లాలోనూ సొంత కట్టడాల నిర్మాణం కోసం స్థలం పొందే ప్రయత్నం జరుగుతున్నట్లు తెలిపిన ఆయన, యూజీసీ గుర్తిం పు పొందిన 39 కోర్సులకు అనుమతినిచ్చనట్లు, న్యాక్ ఏ ప్లస్ గుర్తింపు లభించిందని, 13 కోర్సులను ఆన్‌లైన్ ద్వారా బోధనకు అవ కాశం ఉంది. ఒకేసారి రెండు కోర్సుల్ని పొందేందుకు అవకాశం కూడా ఉన్నదన్నారు. ఎమ్మెస్సీ, ఎంఎస్‌డబ్ల్యూ తదితర నూతన కోర్సుల్ని ఈ సంవ త్సరం ప్రారంభిస్తున్నట్లు తెలిపిన ఆయన, గత సంవత్సరం 18,600 మంది అభ్య ర్థులు ప్రవేశాలు పొందారని, సంవత్సరంలో రెండుసార్లు తాము అడ్మిషన్లు చేసుకుంటామని, విద్యార్థుల నుంచి కూడా అపూర్వ స్పందన లభిస్తున్నదన్నారు. ఈ సందర్భంలో ప్రాంతీయ కేంద్రం డైరెక్టర్ డా.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కర్ణాటక ఓపెన్ యూనివర్సిటీ ఛాన్సలర్ డా.శరణప్పవైద్యనాథ్ హలసే

04ATP09_04ATP09.qxd 09-07-2023 PM 10:43 Page 1



# జయహో జనసేన..

## - జనసేన జయబేరి కార్యక్రమానికి అడుగడుగున నీరాజనం - జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ టిసి వరుణ్‌కు మహిళల హారతులు - పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలు వివరిస్తూ.. నగర ప్రజలకు భరోసానిస్తూ - తొలి రోజు దిగ్విజయంగా ప్రారంభమైన జనసేన జయభేరి





జనసేన జయబేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం అర్బన్, జులై 9 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ.. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సిద్ధాంతాలను వివరిస్తూ.. క్షేత్రస్థాయిలో ప్రజలను మమేకం చేస్తూ.. జనసేన అనంతపురం జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ టిసి.వరుణ్ ఆధ్వర్యంలో చేపట్టిన జనసేన జయభేరి కార్యక్రమానికి విశేష ఆదరణ లభించింది. ఆదివారం అనంత నగరంలోని పాతూరు తాడిపత్రి బస్టాండ్ వద్దనున్న చెన్నకేశవస్వామి దేవాలయంలో టిసి వరున్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జనసేన జయభేరి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డప్పు వాయిద్యాల నడుమ టిసి. వరుణ్ నాయకత్వంలో శ్రేణులు జనసేన జయబేరి కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు మంగళ హారతులు పడుతూ.. వరుణ్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిసి వరున్ ఇంటంటికీ వెళ్తూ.. అందరిని పేరుపేరునా పలక రిస్తూ ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు.

అదే సందర్భం లో వైసిపి ప్రభు త్వంలో జరుగుతున్న అన్యాయాలను ఆకృత్యాలను.. అర్హులైనప్పటికీ ప్రభుత్వ పథకాలను అందించడంలో చూపు తున్న పక్షపాత వైఖరిని తూర్పా రబ ట్టారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాల ను వివరిస్తూ.. తాము అధికారంలోకి వస్తే అనంత నగరానికి చేసే అభివృద్ధి ని పేర్కొంటూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ మా ట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాల కాలంలో అనంత నగరంలో జరిగిన అభి వృద్ధి శూన్యమన్నారు. కేంద్ర ప్రభు త్వ నిధులతో చేపట్టిన అభివృద్ధిని కూడా తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిగా పేర్కొనడం సిగ్గు చేటు అన్నారు. ఎన్నికల సమయంలో అనంత నగర అభివృద్ధికి ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా స్థానిక నాయకులు అమలు చేసిన పాపాన పోలేదన్నారు. ఇప్పటికే అర్హులైన వికలాంగులు వితంతువులు వృద్ధులకు పార్టీల పక్షపాతంతో పింఛ న్లురద్దు చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నా మన్నా రు. పార్టీలకు అతీతంగా అభజవృద్ధి జరగాలంటే అది జనసే నతో మాత్రమే సాధ్యమవు తుందన్నారు. మీకు అన్ని వేళలా తాను అండగా ఉంటానని, మీకు ఏ సమస్య వచ్చినా తాను ముందు నిలుస్తానని టిసి వరున్ భరోసా ఇచ్చారు. అభివృద్ధిని మంట కలిపి స్వార్థ ప్రయోజనాల కోసం పాకులా డు తున్న అధికార వైసీపీని ఎదిరిస్తూ.. ప్రజలకు అండగా నిలుస్తున్న జన సేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను ఆశీర్వదించి జనసేన పార్టీని ఆదరించాలని వరు ణ్ విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్క సైనికుడు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందు బాటు లో ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో రాష్ట్ర కార్యక్రమాల ప్రధాన కార్యదర్శి భవాని రవి కుమార్, నగర అధ్యక్షులు పొది లి బాబురావు, రాప్తాడు ఇన్‌చార్జ్ పవన్‌కుమార్, తాడిపత్రి ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి, అనంతపురం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళీ కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జయరాంరెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, కార్యదర్శిలు సంజీవ రా యుడు, రాపా ధనుంజయ్, చొప్ప చంద్ర, కిరణ్ కుమార్, గౌతమ్ కుమార్, సిద్దు, అవుకు విజయ్‌కుమార్, ముప్పూరు కృష్ణ, నగర ఉపాధ్యక్షులు గ్రంథి దివాకర్, జక్కిండ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు రొల్లభాస్కర్, మేదర వెంకటేష్, వెంకటనారాయణ, హుస్సేన్, దరాజ్‌భాష, కార్యదర్శిలు లాల్ స్వామి, మురళీ, రాజేష్‌ఖన్నా, వడ్డే వెంకటేష్, కేశవ, వెం కటరమణ, నెట్టి గంటి హరీష్, ఆకుల ప్రసాద్, ఆకుల అశోక్, బళ్లారి అశోక్ కుమార్, పవన్‌కుమార్, కార్యక్రమాల కమిటీ సభ్యులు ఎస్కేయూ రమణ, వెంకటేష్, సంతోష్, మండల అధ్యక్షులు తోట ఓబులేసు, గంటా రామాంజి, రామకృష్ణ, ఎర్రిస్వామి, నాయకులు గల్లా హర్ష, కాయగూరల విజయభాస్కర్, హిద్దు, మహేష్, బాబ్జాన్, సల్మాన్, సంపత్ టింకు, కట్ల శీన, కొండి శెట్టి ప్రవీణ్ కుమార్, చిరు, విజయ్‌భాస్కర్, సురేష్, మౌళినాథ్, దేవా రాయల్ విజయ్, పూల శెట్టి నారాయణస్వామి, బళ్లారి వెంకటేష్, వీర మహిళలు జెక్కిరెడ్డి పద్మావతి, అనసూయ, మంజుల, దోనే సరిత, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# కాపు సంక్షేమ సేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులుగా పత్తి చంద్రశేఖర్



పత్తి చంద్రశేఖర్

అనంతపురం కల్చరల్, జులై 9 ప్రభాతవార్త

విద్యావంతుడు, న్యాయవాది, ప్రజా సమస్యల పట్ల అవగాహన మెండుగా ఉన్న పత్తి చంద్రశేఖర్ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజా క్షేత్రంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. అదే విధంగా కాపుల సంక్షేమ అభివృద్ధికి కాపులకు సంబంధించి ఏ సమస్యలు ఉత్పన్నమైన తన వాణిని బలంగా వినిపిస్తూ.. అందరివాడిగా నిలిచారు. పత్తి చంద్రశేఖర్, ఇదే క్రమంలో కాపు సంక్షేమ సేన రాష్ట్ర అధ్యక్షులు హరి రామజోగయ్య పత్తి చంద్రశేఖర్ సేవలను గుర్తించారు. ఆయనకు సముచిత స్థానం కల్పిస్తూ.. తన కార్యవర్గంలో ఇది వరకే స్థానంలో కల్పించారు. తాజాగా కాపు సంక్షేమ సేన పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యులుగా పత్తి చంద్రశేఖర్‌ను నియమించారు. ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ మాట్లా డుతూ.. కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు హరి రామజోగయ్య తనపై ఎంతో విశ్వాసాన్ని ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని పత్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈసందర్భంగా పలువురు ప్రముఖులు పత్తి చంద్రశేఖర్‌కు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జేడీ

## - భోజనం బాగుందని వార్డెన్ అనితకు ప్రశంసలు




ఎస్సీ గర్ల్స్ హాస్టల్లో భోజనాన్ని పరిశీలిస్తున్న జేడీ, ఏఎస్‌డబ్ల్యూవో

విద్యార్థులతో భోజనం తింటున్న జేడీ మదుసూధన్‌రావు, ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి

అనంతపురం న్యూటౌన్, జూలై 9 ప్రభాతవార్త

నగరంలో గిల్డాఫ్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న ఎస్సీ ప్రీ మెట్రిక్ హాస్టల్‌ను సోషల్ వేల్ఫేరన జేడీ మదుసూధన్‌రావు,ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి కలిసి తనిఖీ చేశారు. మొదట మెనూ ప్రకారంగా భోజనం చేశారా? లేదా? అని పరిశీలించి తర్వాత విద్యార్థులతో కలిసి భోజనం (బిరియాని) తిన్నారు. భోజనం బాగుందా? అని జేడీ విద్యా ర్థులను అడగగా...బాగుందని సమాధానం ఇచ్చారు. జేడీ, ఏఎస్డ బ్ల్యూవో కూడా భోజనం బాగుందని వార్డెన్ అనితను అభినందిం చారు. అలాగే అక్కడే ఉన్న ఎస్సీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్‌ను కూడా తనిఖీ చేశారు. అక్కడ కొత్త మెనూ ప్రకారంగా చికెన్ బిరియాని, గోంగూర, పెరుగు పచ్చడి చేశారా? లేదా? అని పరిశీలించారు. మెనూ ప్రకారంగానే చికెన్ బిరియాని, గోంగూర, పెరుగు పచ్చిడి చేశారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ....ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని హాస్టల్స్‌లో కొత్త మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని, కొత్త మెనూ ప్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్స్‌ను శుభ్రంగా ఉంచుకోవా లన్నారు. హాస్టల్స్‌కు వచ్చిన వారితో మర్యాదగా వ్యవహరిం చాలన్నారు. హాస్టల్స్‌లో మరుమత్తుల కోసం దాతలను సంప్రదించాలని కోరారు. అంత కము ందు ఏఎస్‌డబ్ల్యూవో శారదనగర్‌లోని ఎస్సీ బాయ్స్ కాలేజ్ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొత్త మెనూ ప్రకారంగా ఉదయం టిఫెన్ పూరి పెట్టడ ంతో సంతృప్తి వ్యక్తం చేసి వార్డెన్ నందమోహన్‌రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా ఏఎస్ డబ్ల్యూవో మాట్లాడుతూ...ప్రతి వార్డెన్ కొత్త మెనూను అమలు చేయాల న్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని వార్డెన్లను కోరారు.

# పవన్‌పై వ్యక్తిగత విమర్శలు మానండి లేదంటే ప్రతిఘటిస్తాం

## - పామిడిలో జనసేనపార్టీ నాయకుల నిరసన



నిరసన తెలుపుతున్న జనసేనపార్టీ నాయకులు

పామిడి, జులై 09 ప్రభాతవార్త

అధికారపార్టీ వైసీపీ నాయకులు జనసేనపార్టీ అధినేత పవన్‌కళ్యాన్‌పై వ్యక్తగత విమర్శలు మానుకోవాలని లేదంటే ప్రతిఘటిస్తామని ఆపార్టీ జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ, మండల అధ్యక్షులు ధనుంజయ, నియోజకవర్గ నాయకులు అనీల్‌కుమార్ హెచ్చరించారు. జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాన్‌పై అధికారపార్టీ వ్యక్తిగత దాడిని నిరశిస్తూ ఆపార్టీ శ్రేణులు ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లో ఆరోపణలు ప్రత్యారోపణలు సర్వసాధారణం అని అయితే రాజకీయంగా పవన్‌కళ్యాన్‌ను ఎదుర్కొలేని అధికారపార్టీ నాయకులు ఆయనపై వ్యక్తగత దూషణలకు దిగటం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. 'వారాహి' ద్వార పవన్‌కళ్యాన్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే పెత్తందారీ వ్యవస్థను పెంచి పోషిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి భయం పుట్టుకొచ్చి రాజకీయ ఘర్షణలు, మత విద్వేశాలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తూ వ్యక్తిగత విమర్శలు చేస్తుండటం దుర్మార్గం అన్నారు. రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షమాన్ని గాలికొదిలిన జగన్మోహన్‌రెడ్డి, ఆపార్టీ నాయక గణం ప్రతి పక్షాలను కించపరిచేలా వ్యవహరిస్తూ ఆయా పార్టీల కార్యకర్తల మనోభా వాలను దెబ్బ తీస్తున్నారని ఇప్పటికైనా తమ పద్దతుల ను మార్చు కోవాలని లేనిపక్షం లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈకార్య క్రమం లో జనసైనికులు హరికృష్ణ, జీవన్‌కుమార్, రాము, సూర్య, అబ్దుల్, బాస్కర్‌గౌడ్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వైవీఆర్‌ను కలిసిన మునగల



ఎమ్మెల్యే వైవీఆర్ తో మునగల రంగనాయకులు

పామిడి, జులై 09 ప్రభాతవార్త

పామిడి గ్రామపంచాయతీ 1వ వార్డు వైసీపీ ఇన్‌చార్జ్ మునగల రంగనాయకులు ఆదివారం ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని కలిశారు. గత ఎన్నికల్లో పామిడి నగరపంచాయతీని గ్రామపంచాయతీగా మారుస్తూ అభివృద్ధికి పాటు పడుతామని హామి ఇచ్చిన ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి అందుకనుగుణంగా ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రూ.కోట్ల నిధులతో పట్టణాభివృద్ధికి పాటుపడుతున్న విషయం తెలిసిందే. పామిడి, పి.కొండి పురం, పి.కొత్తపల్లి గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేయిస్తూ పట్టణ రూపురేఖలను మారుస్తు న్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డికి మునగల రంగనాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వైసీపీ నేతలు పి.కొండాపురం సునీల్‌రెడ్డి, పి.కొత్తపల్లి ఎం.హెచ్. అనీల్‌కుమార్‌రెడ్డి, పామిడి పార్వతీ శ్వర్‌రెడ్డిలు పార్టీ నాయకులను సమన్వయం చేసుకుంటూ పామిడిని అభివృద్ధి వైపుగా తీసుకెళ్తుండటం గర్వించదగ్గ విషయం అన్నారు. అమల వుతున్న పథకాలు సాధిస్తున్న ప్రగతిని చూస్తూ అభివృద్ధి ఫలాలను అందుకుంటున్న ప్రజలు రాబోవు ఎన్నికల్లో వైసీపీ మరోసారి గెలిపిస్తారని తద్వార ముఖ్య మంత్రిగా జగన్మోహన్‌రెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డి అత్య దిక మెజార్టీ సాధించి తిరిగి బాధ్యతలు చేపడుతారని మునగల రంగ నాయకులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# ఏడాది కూడా గడువకముందే సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి బదిలీ

## - నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్‌రెడ్డి



నూతన సిఐగా బాధ్యతలు చేపట్టనున్న రాజశేఖర్‌రెడ్డి.

పామిడి, జులై 09 ప్రభాతవార్త

పామిడి సిఐగా విధులు నిర్వహిస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డిని ఏడాది కూడా గడువకముందే పోలీస్ ఉన్నతాధికారులు కర్నూలు జిల్లాకు బదిలీ చేయటం గమనార్హం. గార్లదిన్నె ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పదోన్నతి పొంది విఆర్‌లో ఉన్నటువంటి కిరణ్‌కుమార్‌రెడ్డి గత ఏడాది అక్టోబర్ 23న పామిడి సిఐగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డ రూరల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో ఇదివరకు గుత్తి సిఐగా విధులు నిర్వహించిన రాజశేఖర్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో పామిడి నూతన సిఐగా ఆదివారం బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్‌రెడ్డి ముఖ్యంగా పోలీస్ సిబ్బందిని సమ న్వయం చేసుకుంటూ అధికార, ప్రతి పక్ష, వివిధ రాజకీయ పక్షాలు, కుల, ప్రజా సంఘాలను కలుపు కుపోతూనే శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తూ.. అసాం ఘీక కార్య కళాపా ల నిర్మూలనకు చర్యలు చేపడుతారా.. అన్నది వేచి చూడాల్సిందే.

# ప్రేమకు ప్రతిరూపం సత్యసాయి

## -ఆర్.జె.రత్నాకర్ - జగరాజుపల్లిలో గ్రామసేవ



జగరాజుపల్లిలో ఆర్.జె.రత్నాకర్‌కు ఘనస్వాగతం పలుకుతున్న దృశ్యం



మొక్కలు నాటుతున్న ఆర్.జె. రత్నాకర్

పుట్టపర్తి, జులై 09, ప్రభాతవార్త

ప్రేమకు, సేవకు ప్రతిరూపం భగవాన్ సత్యసాయి బాబా అని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లిలో విదేశీభక్తులతో కలసి ఆయన గ్రామసేవలో పాల్గొన్నారు. ఆ గ్రామస్తులు తోరణాలు కట్టి ముగ్గులు వేసి పూర్ణకుంభంతో మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 108 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సాయిభక్తులను ఉద్దేశించి రత్నాకర్ మాట్లాడుతూ, భగవాన్ సత్యసాయి బాబా ప్రపం చానికి ప్రేమను పంచి సేవా భావాన్ని అలవర్చారన్నారు. బాబా శివైక్యం చెందిన భక్తులు ఆయన చూపిన మార్గంలో నడుస్తున్నారని, ఖండం తరాలు దాటి దేశవిదేశాల నుండి ఇక్కడకు వచ్చి ఎల్లలు లేని ప్రేమాను భూతితో సేవలో పాల్గొని తరిస్తున్నారన్నారు. ప్రధానంగా పచ్చద నం, పర్యావరణ ంకాపాడేందుకు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ పెద్ద సంకల్పంతో ముందుకెళుతోందని, కోటి మొక్కల పెంపకంచేపడు తోందన్నారు. ఇందులో భాగంగా సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్‌కు చెందిన జోన్ 8,9 మిడిల్ లిస్ట్ గల్ఫ్ దేశాలు, దక్షిణాఫ్రికా, మారిషష్, మొరాకో, ఇథియోపియా, సిసెల్స్ దేశాలకు చెందిన వందలాది మంది భక్తులు పర్తి యాత్రగా ఇక్కడకు విచ్చేసి గ్రామసే వలో పాల్గొన్నారన్నారు. పచ్చదనం, పర్యావరణం ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ చెట్లు పెంచాలన్నారు. ఆక్సిజన్ ఇవ్వడమేకాకుండా ఫలసాయం, చెట్ల ద్వారా మంచి వార్షాలు కురిసి నీటి సౌలభ్యత పుష్కలమై వ్యవసాయంతో సహా అన్ని రంగాలు మానవాళి మనుగడకు దోహదపడడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి అనంతరం వస్త్రాలు, అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా

## - నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించిన పల్లె -పలు కుటుంబాలకు పరామర్శ



ఆర్థిక సాయం అందిస్తున్న మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తిటౌన్, జులై 09, ప్రభాతవార్త

కార్యకర్తలకు అండగా ఉంటామని అధైర్యపడవద్దని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి భరోసా కల్పించారు. ఆదివారం పల్లె పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. అనారోగ్యంతో ఉన్నవారి ఇళ్ళకు స్వయంగా వెళ్ళి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. మున్సిపాలిటీ పరిధి లోని కర్ణాటక నాగేపల్లిలో శ్రీనివాసులు అనే టిడిపి కార్యకర్త అనారో గ్యంతో ఉన్నాడని తెలిసి పల్లె వారి ఇంటికెళ్ళి యోగక్షేమాలు అడిగి ధైర్యంగా ఉండాలన్నారు. అలాగే శ్వాసకోశ వ్యాధితో బాధపడుతున్న రమణకు ఆర్థిక సాయం చేసి, వంట మాస్టారుగా పేరున్న రామయ్య మరణించడంతో వారి ఇంటికి వెళ్ళి ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి ఆర్థిక సాయం చేశారు. అదే విధంగా ఓడిసి మండలంలో పల్లె పర్యటించి పలు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. పుట్టపర్తి పట్టణంలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులకు వారి యోగక్షేమాలు అడిగి, టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# రైతన్నల గోడు పట్టని సీఎం జగన్ ఓ అబద్ధాల పుట్ట..

## - పంటల భీమా చిలకరింపు మాత్రమే.. - రైతుకు గోరంత సాయం చేసి ప్రచారం ఆర్భాటం చేస్తున్నారు - సీపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్



మాట్లాడుతున్న సీపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, జులై 9 ప్రభాతవార్త బ్యూరో

అకాల వర్షాలు, పెరిగిన నాసిరకపు విత్తనాల ధరలు మరోవైపు పెట్టుబడి భారం, ప్రకృతి విపత్తులతో తీవ్రంగా నష్టపోయిన రైతుల గోడుపట్టని ముఖ్యమంత్రి ఉంటే ఎంత ఊడితే ఎంత అని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఘాటుగా విమర్శించారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో జాఫర్ ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణ స్వామి, మల్లికార్జునతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ప్రభుత్వమే భీమా చెల్లిస్తుందని గొప్పలు చెప్పి సీఎం జగన్ 10 లక్షల 20వేలు మంది పై చిలుకు రైతులు పంట నష్టాలకు గురైతే కళ్లకు కనబడలేదా అంటూ సూటిగా ప్రశ్నించారు. జిల్లాలో 1 లక్ష 36వేల 950 మంది రైతులు నష్టపోతే కేవలం 213 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని అసహనం వ్యక్తం చేశారు. రైతులు పండించిన అన్ని పంటలకు బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్ రైతుల పట్ల వ్యవహరిస్తున్న మోసపూరిత విధానాలకు వ్యతిరేకంగా రైతుల పక్షాన అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు రైతులు, ప్రజలందరినీ మమేకం చేసి మిలిటెంట్ ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, శ్రీరాములు, కేశవరెడ్డి, మల్లికార్జున, గిరిజన సమాఖ్య అధ్యక్షుడు రామాంజినేయులు పాల్గొన్నారు.

# విధుల్లోకి కమిషనర్ భాగ్యలక్ష్మి



కమిషనర్‌కు స్వాగతం పలుకుతున్న అదనపు కమిషనర్

అనంతపురం, జులై 9 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి ఆదివారం విధుల్లోకి చేశారు. ఈ ఏడాది మార్చి 16న కమిషనర్ కార్యాలయంలో కిందకు పడి కాలు ఫ్యాక్చర్ అయిన విషయం విధితమే. మూడు నెలల తర్వా త ఆమె విధుల్లోకి చేరగా అద నపు కమిషనర్ రమణారెడ్డి పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు.

# హంపీలో ప్రారంభమైన జీ-20 సదస్సు

## - 20 సభ్యత్వ దేశాలు, 9 ఆహ్వాన దేశాల ప్రతినిధుల హాజరు




జీ-20 సదస్సుకు ముస్తాబైన హంపీలోని పరిసరాలు

బళ్లారి, జూలై 09, ప్రభాతవార్త ; విశ్వవిఖ్యాత పర్యాటక స్థలమైన హంపీలో ఈనెల 9వ తేదీ నుంచి జీ-20 సదస్సు ప్రారంభమయ్యింది. వివిధ దేశాల ప్రతినిధులతో పాటు ప్రముఖులు పాల్గొంటున్నారు. ఈనెల 11వ తేదీ వరకు కల్చరల్ వర్కింగ్ గ్రూప్ మీటింగ్, 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మూడు రోజుల పాటు జీ-20 సెర్ప సభ జరగనుంది. ఈ ఉభయసభల్లో 20 సభ్యత్వ దేశాలు, 9 ఆహ్వాన దేశాల ప్రతినిధులు పాల్గొంటారు. విశేషంగా హంపీలో జీ-20 సదస్సు జరుగుతున్న నేపథ్యంలో కర్ణాటక రాష్ట్రంతోపాటు విశ్వప్రసిద్ధమైన హంపీకి మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి రాచబాట వేసినట్లయ్యింది. ఈ సదస్సులో ప్రధానంగా విజయనగరరాజుల కాలంనాటి చారిత్రక స్మారకాల ప్రాధాన్యతను ప్రతినిధులకు వివరిస్తారు. అలాగే సాంస్కృతిక కళా ప్రదర్శన ద్వారా హంపీ గత వైభవం చాటిచెప్పేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సభ నేపథ్యంలో ఆయా దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులకు హంపీ వీక్షణకు అవకాశం కల్పిస్తారు. అలాగే పర్యాటకులకు ఎటువంటి నిర్బంధం జీ-20 సదస్సు కారణంగా విధించలేదు. అత్యున్నత ప్రతినిధులు స్మారకాలను సందర్శించే నేపథ్యంలో ఆయా స్మారకాల ప్రాంతంలో పర్యాటకులకు ప్రవేశం ఉండదు. మిగిలిన చోట్ల హంపీ వీక్షణకు టూరిస్టులకు ఎటువంటి నిర్బంధం ఉండదని జిల్లా అధికార యంత్రాంగం పేర్కొంది. ఐరోపా కూటమితో పాటు పది దేశాలు కలిసి ఏర్పాటు చేసుకున్న కూటమి జీ-20 సదస్సు. ఈ దేశాలు గ్లోబలైజేషన్, ఆర్థికతతో పాటు వివిధ ప్రముఖ అంశాలపై చర్చించి పరిష్కారమార్గాలు కనుగొనే కీలక సమావేశం జరుగుతుంది. భారతదేశం కూడా జీ-20 జాబితాలో సభ్యత్వం కలిగి ఉంది. ఈసారి జీ-20 దేశాల అధ్యక్షత స్థానం భారతదేశానికి లభించింది.

ఆ మేరకు సదస్సు జరిపే ఆతిథ్యాన్ని భారతదేశం పొందింది. ఈ నేపథ్యంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో జీ-20 దేశాల సభను భారతదేశం నిర్వహిస్తుంది. కర్ణాటకలోని మైసూరు, బెంగళూరు, హంపీలో జీ-20 సదస్సులు జరుగుతాయి. సదస్సు నేపథ్యంలో హంపీ, కమలాపుర ప్రాంతంలో పోలీసు యంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. ఒక ఎస్పీ, నలుగురు ఏఎస్పీలు, తొమ్మిది డీయస్పీలు, 35 మంది సీఐలు, 79 ఎస్ఐలు, 139 మంది ఏఎస్ఐలు, 1076 పోలీసు సిబ్బంది, హెచ్‌సీలను బందోబస్తుకు వినియోగించినట్లు, భద్రతకు అవసరమైన అన్ని ప్రాంతాల్లో యాంటీడ్రోన్ నోటిఫికేషన్ జారీలో ఉన్నట్లు అధికారవర్గాలు తెలిపాయ.

# శబాష్ సైపు భాయ్.. అభినందించిన సీఎం జగన్



సీఎంకు మైనార్టీల సమస్యలను వివరిస్తున్న సైపుల్లా బేగ్

అనంతపురం సిటీ, జులై 9 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శభాష్ సైపు భాయ్ అంటూ వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్‌ను అభినందించారు. జిల్లా పర్యటనలో భాగంగా కళ్యాణదుర్గం విచ్చేసిన ముఖ్య మంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డిని వైసీపీ మైఆనర్టీ వభాగం అధ్య క్షులు సైపుల్లాబేగ్ క లిశా రు. ఈసందర్భంగా వైసీపీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలకు చేకూరిన మేలును వివరి స్తూమత పెద్దలను కలిసేందుకై నిర్దేశించిన హార్దిల్‌మె వైఎస్ఆర్.. హమ్ సాత్ జగన్‌కె సాత్ కార్యక్రమం జరుగుతున్న తీరును సీఎంకు వివరిం చారు. ముస్లింలంతా వైసీపీ పాలనలో జరుగుతున్న మేలు పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని సీఎంకు వివరించారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో మైనార్టీ ఆత్మీయ సదస్సులను నిర్వహించనున్నామని సీఎం జగన్‌కు సైపుల్లా బేగ్ వివరించారు. దీంతో శభాష్ సైపుభాయ్ అంటూ ఆయనను అభినంది ంచారు. ఇదే సందర్భంలో మసీదులకు వెళ్లినప్పుడు దుల్హాన్ పథకానికి ప్రస్తు తం అమలు చేస్తున్న చదువు నిబంధనలు రెండేళ్లపాటు సవరించాలని బిసి- ఈ క్యాస్టులోకి మొఘల్ సయ్యద్ పఠాన్‌లను చేర్చాలని, మసీదు డెవల ప్మెంట్‌ఫండ్ ఇవ్వాలని విన్నపాలు వస్తున్నాయని ఆయన సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీఎం పరిశీలిస్తానని భరోసా ఇచ్చినట్లు సైపుల్లా బేగ్ పేర్కొన్నారు.

# అఖిల భారత విద్యార్థి పరిషత్ 75వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



75వ అవిర్భావ దినోత్సవం వేడుకల దృశ్యం

ఎస్కేయూ, జూలై 9, ప్రభాతవార్త: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 75వ అవిర్భావ దినోత్సవం వేడుకలను ఎస్కేయూ మెయిన్ గేట్ వద్ద ఘనంగా నిర్వహించటం జరిగి ంది. కార్యక్రమానికి ఎబివిపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు కవిత, స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు వాల్మీకీ చెన్నయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు రాకేష్, ఎస్కేయూ కమిటీ అధ్యక్షులు దివాకర్ నాయక్ మరియు ఎబివిపి నాయకులు ఇంద్ర, సుదీర్, బద్రి, వికాస్, హరి, కుళ్లాయప్ప, రవితేజ, యోగేంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ అఖిల భారతియ విద్యార్థి పరిషత్ జ్ఞానం, శీలం, ఏకతా అనే నినాదంతో దేశంలోని విద్యార్థుల్లోనూ, యువతలోనూ దేశభక్తి భావాలను నింపుతూ దేశ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అంటే కేవలం విద్యా రంగా సమస్యలపై పోం టం చేయటం మాత్రమే కాదు. దేశ, సమాజ సేవలో ముందు ఉంటుం దన్నారు.

# వికలాంగుల సంక్షేమానికి మరింత తోడ్పాటును అందించండి - సీఎంను కోరిన రంగనాథ్‌రెడ్డి

అనంతపురం సిటీ, జులై 9 ప్రభాతవార్త

వికలాంగుల సంక్షేమానికి మరింత తోడ్పాటునందించాలని వైఎస్ఆర్‌సిపి వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు మారపరెడ్డి రంగనాథరెడ్డి విన్నవించారు. కళ్యాణదుర్గం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వికలాంగుల విభ్రాగం జిల్లా అధ్యక్షులు రంగనాథరెడ్డి కలిసి వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించి వినతిపత్రం అందించారు. అదే విధంగా పార్టీ బలోపేతం కోసం కృషిచేస్తున్నానని, పార్టీ పిలుపునిస్తున్న అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నానని ఆయన సీఎంకు వివరించారు. వికలాంగుల విభాగంజిల్లా అధ్యక్షులుగా అవకాశంకల్పించినందుకు ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ పటిష్టతకు మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయనకు సీఎం సూచించినట్లు తెలిపారు.